
ANDHRAJYOTHY

ఆంధ్రజ్యోతి

నల్లగొండ

3

సోమవారం 27 జనవరి 2025



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ : 18004251442

యాదాద్రి : 1800 425 7106

సూర్యాపేట : 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 84

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.117	190	210
సూర్యాపేట	రూ.125	180	210
నల్లగొండ	రూ.130	180	200

ఉష్ణోగ్రత గరిష్ఠం 29.5 । కనిష్ఠం 17.0



నల్లగొండ మండలం గుండ్లపల్లిలో మంజూరు పత్రాన్ని లబ్దిదారురాలికి అందజేస్తున్న ప్రత్యేకాధికారి అనితా రామచంద్రన్, కలెక్టర్ ఇలా త్రిపాఠి

సంక్షేమ పథకాలు
నిరంతరం సాగుతాయి

- అర్హులందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు
- ఇంకా అర్హులుంటే గుర్తించి పథకాలందిస్తాం
- జిల్లా ప్రత్యేకాధికారి అనితారామచంద్రన్
- అట్టహాసంగా నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభం

నల్లగొండ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు నిరంతరాయంగా కొనసాగుతాయని జిల్లా ప్రత్యేకాధికారి, సీనియర్ ఐఏఎస్ అధికారి అనితారామచంద్రన్ అన్నారు. ఆదివారం మండలంలోని గుండపల్లి గ్రామంలో రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను అట్టహాసంగా ప్రారంభించి లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు పంపిణీ చేశారు. లబ్ధిదారులు త్వరగా ఇళ్లను నిర్మించుకోవాలని, ఆరు నెలల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి గృహ ప్రవేశానికి వస్తానని అన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, పేదల కళ్లలో ఆనందం కలిగినప్పుడే నిజమైన పండుగన్నారు. •4లో..



పథకాలతో పేదల కళ్లలో ఆనందం

- త్వరలో సన్న బియ్యం పంపిణీ
- రాష్ట్రంలో పారదర్శక పాలన
- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మేమున్నామనే
భరోసా కల్పిస్తాం



- నల్లగొండలో రేపు మహాధర్నా
- రైతులకిచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలం
- రైతుభరోసా విషయంలో పట్టపగలే మోసం
- కోర్టు ఉత్తర్వుల ప్రకారం 11 నుంచి 2గంటల వరకు ధర్నా
- 'ఆంధ్రజ్యోతి'తో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైంది.. రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు.. బీఆర్ఎస్‌కు మొదటి నుంచి ఆయువుపట్టుగా నిలిచిన రైతాంగం కష్టాల్లో ఉన్నప్పుడు వారికి ఊరట కలిగించాలని, వారి తరపున ప్రభుత్వంపై పోరాడేందుకు మేమున్నామనే భరోసా కల్పించేందుకే మంగళవారం నల్లగొండలో రైతుమహాధర్నా నిర్వహిస్తున్నాం.. అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండలో నిర్వహించే మహాధర్నా నేపథ్యంలో ఆదివారం 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలు వివరించారు.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)

వ్యవసాయరంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేసిన ప్రభుత్వ వైఖరిని ఈ మహాధర్నాలో ఎలుగెత్తి చాటుతాం. రాష్ట్రంలో తిరోగమనంలోకి వచ్చిన వ్యవసాయరంగ పరిస్థితిని ప్రజలకు వివరిస్తాం. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు ఈ మహాధర్నాకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తారు.

రైతులకిచ్చిన హామీలన్నీ అసంపూర్ణమే

ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం రుణమాఫీ

- మిగతా 4వ పేజీలో...



జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి



పోలీసుల గౌరవ వందనం స్వీకరించి మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి



రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు
ప్రభుత్వం కృషి

- రైతుభరోసా సహాయం రూ.12వేలకు పెంపు
- కొత్త రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
- ప్రతీ నియోజకవర్గానికి 3,500 ఇళ్లు
- రహదారుల అభివృద్ధికి నిధులు
- కలెక్టర్
- ఘనంగా గణతంత్ర దినోత్సవం

నల్లగొండ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రం ఆవిర్భవించి పదిన్నర ఏళ్లు పూర్తయ్యాయని, రాష్ట్ర ప్రజల బంగారు భవిష్యత్తు కోసం పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలుచేస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతకాన్ని కలెక్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే జరిగిందని తెలిపారు. ప్రణాళికాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 4,276ఎన్యుమరేషన్ బ్లాక్‌లుగా విభజించి 4,060 మంది ఎన్యుమరేటర్‌లు, 409మంది సూపర్‌వైజర్ల ద్వారా సర్వే పూర్తి చేశామన్నారు. ఈ సర్వే ద్వారా 5,11,638 కుటుంబాల సమగ్ర సమాచారాన్ని సేకరించామన్నారు.

- ప్రభుత్వం రైతుభరోసా సహాయాన్ని ఎకరాకు రూ.10వేల నుంచి రూ.12వేలకు పెంచిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 11,90,836ఎకరాల భూమిని సాగు యోగ్యమైనదిగా గుర్తించామన్నారు.
- నిరుపేదలను గుర్తించి కొత్త రేషన్‌కార్డు దరఖాస్తులు, అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులందరినీ చేర్చడంతో పాటు కొత్త కార్డులు జారీ చేస్తున్నామన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అన్నారు.
- ప్రభుత్వం నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున సొంత స్థలం ఉన్న పేదలు ఇంటిని నిర్మించుకునేందుకు రూ.5లక్షల ఆర్థిక సాయం అందించనుందన్నారు. జిల్లాలో ప్రజాపాలన ద్వారా 4,31,731మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. అందులో 1,97,890 ప్రాథమిక దరఖాస్తుదారుల జాబితాను రూపొందించి వార్డు సభల్లో చదివామన్నారు. లబ్ధిదారులకు రూ.5లక్షల ఆర్థిక సాయాన్ని నాలుగు దశల్లో ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు.
- ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి 48 గంటలలోనే మహాలక్ష్మి పథకం కింద మహిళలు, ట్రాన్స్‌జెండర్‌లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 3.75కోట్ల మంది ఉచిత ప్రయాణంతో రూ.165.9కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. మహాలక్ష్మి పథక కింద రూ.500కే వంట గ్యాస్ సిలిండర్‌ను అందిస్తున్నామన్నారు.
- రుణమాఫీ కింద 2,33,981మంది రైతులకు రూ.2,044.83కోట్లు రుణమాఫీ జరిగిందన్నారు. రైతుబీమా కింద ఈ ఏడాది ఇప్పటి వరకు 471మంది రైతులకు సంబంధించి వారి నామినీలకు రూ.23.55కోట్లు చెల్లించామన్నారు.
- జిల్లాలో రహదారులు, సింగిల్ లేన్ నుంచి డబుల్ లేన్ వరకు, డబుల్ లేన్ నుంచి నాలుగు లేన్లుగా..

- మిగతా 6వ పేజీలో...

ట్రిపుల్‌ఆర్‌పై బీఆర్ఎస్,బీజేపీ
ద్వంద్వ వైఖరి

- రాద్ధాంతం చేస్తున్న ఆ పార్టీ నేతలు ఢిల్లీకి వచ్చి కేంద్రమంత్రిని కలవాలి
- భువనగిరి ఎంపీ చామల



నల్లగొండలో విలేకరులతో మాట్లాడుతున్న కిరణ్‌కుమార్‌రెడ్డి

నల్లగొండ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రీజనల్ రింగురోడ్డు అలైన్‌మెంట్ (ఆర్ఆర్ఆర్)పై బీఆర్ఎస్, బీజేపీ ద్వంద్వ వైఖరి అవలంబించి నిర్వాసితులను తప్పుదారి పట్టిస్తున్నాయని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండలోని డీసీసీబీ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలోనే కేంద్రం ఈ అలైన్‌మెంట్‌కు ఆమోదం తెలిపిందని, ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ దాన్ని ఆమోదించిందన్నారు. ఆ రోజు భూనిర్వాసితులకు న్యాయం చేయాలని తాము కాంగ్రెస్ తరపున కొట్లాడామని, మా అభ్యంతరాలను కనీసం అప్పట్లో పరిగణనలోకి తీసుకోకుండా అప్పటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలైన్‌మెంట్ రూపొందించాయన్నారు. కేవలం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికే ఈ రెండు పార్టీలూ వాస్తవాన్ని కప్పిపెట్టి రీజనల్ రింగురోడ్డుపై రైతులను రెచ్చగొడుతున్నాయని విమర్శించారు. కేంద్రంలో బీజేపీనే అధికారంలో ఉందని, కేంద్రమే ఈ అలైన్‌మెంట్‌కు ఆమోదం తెలిపిన విషయం తెలిసి బీజేపీ రాజ్యసభ సభ్యుడు...

- మిగతా 4వ పేజీలో...

మహా ధర్నాను విజయవంతం చేయాలి

మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



రైతు మహాధర్నా స్థల ఏర్పాట్లను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో ఈ నెల 28న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం క్లాక్ టవర్ సెంటర్‌లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి స్థల పరిశీలనచేసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాధర్నాను కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవడంతో కోర్టు ఆదేశాలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం 11 నుంచి 2 గంటల వరకు ఈ మహాధర్నా కొనసాగుతుందని, రైతులందరూ స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కావాలనే కాంగ్రెస్ పార్టీ అడ్డుకున్న కేటీఆర్ రైతు మహాధర్నాను రైతుల సహకారంతో ప్రశాంతంగా నిర్వహిస్తామని, అందుకు పోలీసులు, అధికారులు సహకరించాలని కోరారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్‌వలీ, సింగం రాంమోహన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు బొనగిరి దేవేందర్, జమాల్ ఖాద్రీ, రావుల శ్రీనివాస్‌రెడ్డి, మెరుగు గోపి, బొజ్జ వెంకన్న, గంజి రాజేందర్, రుద్రాక్షి వెంకన్న, బొజ్జ యాదయ్య పాల్గొన్నారు.

నేటి నుంచి 'రైతు భరోసా' నిధులు



నల్లగొండ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం రైతాంగానికి రైతు భరోసా నిధులు కేటాయిస్తూ నిర్ణయం తీసుకోవడంతో పాటు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఇప్పటికే వ్యవసాయశాఖ నుంచి ప్రభుత్వానికి, ట్రెజరీకి నివేదికలతో పాటు డాటా పంపింది. మొత్తం రూ.449కోట్లకు పైగా నిధులు రైతుల ఖాతాల్లో జమకానున్నాయి. ఆదివారం సెలవు కావడంతో బ్యాంకులు పనిచేయకపోవడంతో సోమవారం నుంచి నిధులు జమ చేయనున్నారు.

41,922 మందికి సంక్షేమ పథకాలు

- గ్రామాల్లో వందశాతం లబ్ధిదారుల ఎంపిక
- మండలానికో గ్రామం పైలెట్‌గా ఎంపిక



నల్లగొండ, జనవరి 26 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం నాలుగు ప్రతిష్ఠాత్మక సంక్షేమపథకాలను ఆదివారం ప్రారంభించింది. జిల్లాలోని 31 మండలాల్లో ఈ కార్యక్రమం ఏక సమయంలో కొనసాగింది. మండలానికి ఒక గ్రామం చొప్పున పైలెట్‌గా ఎంపిక చేసి ఆ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, రైతుభరోసా పథకాల లబ్ధిదారులకు వందశాతం పథకాలను మంజూరు చేస్తూ ప్రజాప్రతినిధులు, అధికారులు పత్రాలు అందజేశారు. జిల్లా ఇన్‌చార్జి అధికారిగా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి అనితారాంచంద్రన్, కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్లగొండ మండలం గుండ్లపల్లిలో జరిగిన గ్రామసభలో పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మండలాల ప్రత్యేకాధికారులు ఈ సభల్లో పాల్గొని లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. జిల్లాలోని 31 గ్రామాలకు 10,374 కుటుంబాలకు మొదటిరోజున నాలుగు పథకాల కింద లబ్ధి చేకూరింది. రైతుభరోసా పథకం కింద 31,556 మందికి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం 713, కొత్త రేషన్‌కార్డులు 4,976, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు 4,677 మందికి అందజేశారు. మొత్తం జిల్లాలో మొదటి రోజున 31 గ్రామాల్లో 41,922 మందికి సంక్షేమ పథకాల మంజూరు పత్రాలు అందజేశారు. అత్యధికంగా రైతుభరోసా పథకానికి లబ్ధిదారులను ఎంపికచేయగా, కొత్త రేషన్‌కార్డులకు 4,976 మంది ఎంపికయ్యారు. ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకం కింద కేవలం 713కే లబ్ధిచేకూరింది.

అర్హులందరికీ పథకాలు అందించడమే ధ్యేయం

డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



లబ్ధిదారులకు మంజూరు పత్రాన్ని అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

మునుగోడు రూరల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ ఆరు గ్యారెంటీలను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గుండ్లోరిగూడెం గ్రామంలో ప్రజాపాలన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో శాంతకుమారి, డిప్యూటీ తహసీల్దార్ నేలపట్ల నరేష్, ఎంపీవో కత్తుల స్వరూప, ఇంచార్జి ఏపీఎం ఇండ్ల నాగరాజు, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, జంగిల్, నాగరాజు, బొల్లం మహేష్, ఈర్ల సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

మునిసిపాలిటీలకు ప్రత్యేక అధికారులు

ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం



నల్లగొండ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మునిసిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం ఆదివారంతో ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకాధికారుల నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి జిల్లాలోని చండూరు, చిట్యాల, దేవరకొండ, హాలియా, మిర్యాలగూడ, నల్లగొండ, నందికొండతో పాటు హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట, తిరుమలగిరి మునిసిపాలిటీకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్‌ను ప్రత్యేక అధికారిగా ప్రభుత్వం నియమించింది. వీటితో పాటు ఆలేరు, భువనగిరి, చౌటుప్పల్, మోత్కూర్, పోచంపల్లి, యాదగిరిగుట్ట మునిసిపాలిటీలకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్‌ను ప్రత్యేకాధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. సోమవారం వీరు ఆయా మునిసిపాలిటీల్లో ప్రత్యేకాధికారులు బాధ్యతలు తీసుకోనున్నారు.

రాష్ట్రంలో పారదర్శక పాలన: ఉత్తమ్

● ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలుపుకుంటాం ● పథకాల అమలు నిరంతర ప్రక్రియ


మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పక్కన ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందని ఇరిగేషన్, సివిల్ సప్లయ్ శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని నాతాళ్లగూడెం గ్రామంలో ప్రజాపాలన, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లబ్ధిదారులకు ఆదివారం మంజూరు పత్రాలు అందజేశారు. పథకాల అమలు నిరంతరం ప్రక్రియ అని అన్నారు. ప్రతి వ్యక్తికీ ఆరు కిలోల చొప్పున నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. 50శాతం మంది దొడ్డు బియ్యం తినడం లేదని, అవి పక్కదారి పడుతున్నాయన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సన్నబియ్యం అందజేస్తామని హామీ ఇచ్చారు. రేషన్‌కార్డులో పేర్లు కుటుంబసభ్యుల చేరికలు కూడా చేస్తున్నట్లు తెలిపారు. భూమి లేని నిరుపేదలకు, రైతు కూలీలకు ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి రూ.12వేలు ఇస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా కింద ఎకరం భూమికి సంవత్సరానికి రూ.12వేలు అందిస్తామన్నారు. ఇంటి స్థలం ఉండి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5లక్షలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. 2014 కంటే ముందు కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చామన్నారు. గత బీఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో ఏ ఒక్కరికి రేషన్‌కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. ఉపఎన్నిక జరిగిన మునుగోడు మాత్రమే కొందరికి రేషన్‌కార్డు ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు.

గ్రామసభలో చర్చలు జరగడం సహజం : ఎంపీ చామల



ప్రజాపాలన గ్రామసభలో చర్చ జరగడం సహజమని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు చేసే తప్పుడు ప్రచారాన్ని ప్రజలు పట్టించుకోవద్దన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. ఇలాంటి తప్పులు సరిచేయడానికే ఈ ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమ ఉద్దేశమన్నారు. నీళ్లు, నిధులు నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన గత పాలకులు సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కడ ఉండేవారే సామాన్యులకు తెలిసేదికాదని ఎద్దేవా చేశారు.

ప్రతి ఎకరానికి నీరందిస్తాం : ఎమ్మెల్యే కుంభం



నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. పదేళ్ల పాలనలో సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరలేదని, ప్రజలను పూర్తిగా నిర్లక్ష్యం చేసారని ఆరోపించారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇవ్వలేదని నిరుపయోగమైన భూమికి రైతుబంధు ఇచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. భీమలింగం కాల్వ రీమోడల్‌కు సహకరించాలని మంత్రి దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లగా ఆ కాల్వ అభివృద్ధి కృషి చేస్తానని మంత్రి ఉత్తమ్ హామీ ఇచ్చారు.

కలెక్టర్ హన్మంతరావు మాట్లాడుతూ రేషన్‌కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి సందేశాన్ని స్క్రీన్‌పై చూపించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమానాయక్, భువనగిరి మార్కెట్ కమిటీ రేణుక బాబురావ డీఆర్‌డీవో నాగిరెడ్డి, జిల్లా సివిల్‌సప్లయ్ అధికారి వనజాత, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, మండల ప్రత్యేక అధికారి జగన్నాథరావు, ఎంపీడీవో దండ జితేందర్‌రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఎం జానీ, ఎంపీవో పరుశరాములు, ఎంఆర్ఐ కరుణాకర్‌రెడ్డి, మనోహర్, నాయకులు వాకిటి అనంతరెడ్డి, పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య , బత్తిని సహదేవ్, గరిసే రవి, చిలగూరి సత్తిరెడ్డి, మల్లేశం, భాస్కర్, బద్దం సంజీవరెడ్డి బలరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి చిరునామా తెలంగాణ

● వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ● లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన మంత్రి


కేటీఅన్నారంలో మంజూరు పత్రాలు అందిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, పటేల్‌రమేష్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి

సూర్యాపేటరూరల్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమానికి తెలంగాణ చిరునామాగా నిలిచిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. సూర్యాపేట జిల్లా సూర్యాపేట మండల పరిధిలోని కేటిఅన్నారం గ్రామంలో ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నాలుగు పథకాలను తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడి, జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్‌తో కలిసి మంత్రి ప్రారభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలందరూ కలిసి ఎన్నుకున్న ఈ ప్రజాప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే ఆరు గ్యారంటీలను అమలు చేశామని, ఆర్థిక పరిస్థితులు బాగాలేకున్నా పేదల జీవితాల్లో వెలుగులు నింపాలని ఒక్కొక్క సంక్షేమ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక పరిస్థితులను అంచనా వేసుకుంటూ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేస్తూ నూరు శాతం అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తున్నామన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రూ.10 లక్షల ఆరోగ్యబీమా, గృహలక్ష్మి పథకం కింద 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత విద్యుత్ పాటు పలు పథకాలు కొనసాగించుకుంటూ మిగిలిన పథకాలను రూపకల్పన చేసుకుని మొదటి సంవత్సరంలోనే రూ.21 వేల కోట్లతో రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 100 శాతం అమలు చేసి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందన్నారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు వెళ్లి లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని అనర్హులను గుర్తిస్తే అధికారులే పూర్తి బాధ్యత వహించాలన్నారు. లబ్ధిదారుల ఎంపికలో పార్టీలు, కులాలు ఉండవని పేదప్రజలే ప్రభుత్వానికి బెంచిమార్క్ అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని, ఈ విషయంలో ఎవరికీ సందేహం ఉండొద్దన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపడానికి దశల వారీగా ఒక్కొక్క ప్రజా సంక్షేమ పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఎకరానికి రైతు భరోసా కింద రూ.12వేల ఈ రోజు నుంచి రైతుల ఖాతాల్లో జమ అవుతుందన్నారు. భూమిలేని రైతు కూలీలకు రూ.12వేల ఆర్థిక సాయం చేస్తున్నామని తెలిపారు. 76వ గణతంత్ర దినోత్సవం నాడే రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రైతుభరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు అనే నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంబించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం పథకానికి ఐదుగురు చొప్పున నాలుగు పథకాలకు 20 మంది లబ్ధిదారులకు అర్హత పత్రాలను అందజేశారు.

రైతు భరోసా రూ.15వేలు అమలు చేయాలి : ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం గడిచినా హామీలు పూర్తి స్థాయిలో అమలు కాలేదని, రైతు భరోసా కింద ప్రభుత్వం అందించే రూ.12 వేలకు బదులు ఇచ్చిన హామీ ప్రకారం ఎకరానికి రూ.15 వేల ఇవ్వాలని ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. మహిళలకు, యువతకు భరోసా, నిరుద్యోగ భృతి ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. అదేవిధంగా ఆటో కార్మికులను ఆదుకొని వారికి అండగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాదవ్, పీడీ అప్పారావు, అధికారులు శ్రీదర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, ఏఎంసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, కోతి గోపాల్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, గట్టు శ్రీనివాస్, పెద్దిరెడ్డి రాజా, కక్కిరేణి శ్రీనివాస్, కూరెల్లి శరభాచారి, తదితరులు పాల్గొన్నారు.

భరోసా కల్పిస్తాం

(3వ పేజీ తరువాయి)

రైతుభరోసా, ధాన్యానికి రూ.500 బోనస్, కౌలు రైతులకూ రైతుభరోసా అమలుచేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది. రైతులకిచ్చిన ఏ ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేయలేకపోయారు. కౌలు రైతులకూ రైతుభరోసా ఇస్తామని ఇప్పుడు వారి ఊసే ఎత్తడం లేదు.

అరకొరగానే రుణమాఫీ

రుణమాఫీ రూ.49,500కోట్ల మేర చేయవచ్చని ప్రభుత్వం తొలుత అంచనావేసింది. చివరికి రూ.12,500కోట్లు మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకుంది. రుణమాఫీ విషయంలో రైతులెవ్వరూ సంతోషంగా లేరు. ఏ ఒక్కరూ రుణమాఫీ సక్రమంగా అమలైందని చెప్పడం లేదు.

దొడ్డు రకం ధాన్యానికి బోనస్ ఇవ్వకపోవడం మోసమే

దొడ్డు రకం ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని రాసిచ్చి, తీరా సన్నాలకే ఇస్తామని ప్రకటించి ఇచ్చిన హామీ నుంచి వెనక్కిపోయారు. రాష్ట్రంలో 90శాతం దొడ్డు ధాన్యమే సాగవుతుంది. హామీ ఇచ్చిన రోజున దొడ్డు ధాన్యం ధర రూ.2150 ఉండగా, బోనస్ కలిపి రూ.2650 ఇస్తామని నాడు చెప్పారు. 90శాతం సాగయ్యే దొడ్డురకాలకు బోనస్ ఇవ్వకపోవడంతో రైతులకు ఒరిగిందేమీ లేదు.

రైతుభరోసా విషయంలో మోసం

రైతుభరోసా పథకం విషయంలో పట్టపగలే రైతులను మోసం చేశారు. ఈ పథకం ద్వారా ఏడాదికి ఎకరాకు రూ.15వేలు ఇస్తామని ఇప్పుడు రూ.12వేలకే పరిమితయ్యారు. బోనస్, రైతుభరోసా కలిపి ఎకరాకు ఏడాదికి రూ.40వేల వరకు వస్తాయని రైతులు నమ్మి కాంగ్రెస్‌కు ఓట్లేస్తే, వారి నమ్మకాన్ని వమ్ముచేశారు. కౌలు రైతులకూ రైతుభరోసా ఇస్తామని ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. కౌలు రైతులను గుర్తించారా? లేదా? ఎప్పటి నుంచి కౌలు రైతులకు భరోసా పథకం అమలు చేస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తాం.

కేంద్రానికి, కృష్ణాబోర్డుకు లొంగిన ప్రభుత్వం

కృష్ణాజలాల విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వానికి అవగాహన లేకపోవడం, నిర్లక్ష్యపూరిత వైఖరి కారణంగా వందలాది టీఎంసీల నీరు దిగువకు వెళ్తోంది. కృష్ణాబోర్డుకు, కేంద్రానికి ప్రభుత్వం లొంగిపోయింది. సాగర్ సహా రిజర్వాయర్లన్నీ ఖాళీ అయ్యాయి.

రైతులకు ఊరట కల్పించలేకపోతున్న ప్రభుత్వం

రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోవడంతో పాటు, ఇతర సమస్యలపైనా ప్రభుత్వం ఊరట కలిగించలేకపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 24గంటల విద్యుత్ ఇస్తే, ఈ ప్రభుత్వం వచ్చాక 12గంటలకు మించి ఇవ్వలేకపోతున్నారు. కాళేశ్వరంపైనా దుష్ప్రచారం చేసి నీరివ్వలేదు. దీంతో సాగు తగ్గింది. మొత్తంగా ఏ రకంగా చూసినా ఈ ప్రభుత్వం రైతులను ఆదుకోలేకపోయింది.

కోర్టు ఉత్తర్వుల మేరకు ధర్నా

హైకోర్టు సూచించిన మేరకు ఉదయం 11గంటలకు ధర్నా ప్రారంభించి 2గంటలకు ముగిస్తాం. మహాధర్నాకు స్వచ్ఛందంగా తరలిరావాలని రైతులకు పిలుపునిచ్చాం. కష్టాల్లో ఉన్న రైతులకు అండగా ఉండేందుకు, ఊరట కలిగించేందుకే ఈ ధర్నా నిర్వహిస్తున్నాం. రైతాంగ సమస్యలపై ప్రభుత్వానికి కనువిప్పుకలిగేలా పోరాడతాం.

నిరంతరం సంక్షేమ పథకాలు

నల్లగొండ జిల్లా నోడల్ అధికారి అనితా రామచంద్రన్


సమావేశంలో మాట్లాడుతున్న అనితా రామచంద్రన్

నల్లగొండ, జనవరి 26(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతాయని రాష్ట్ర శిశు మహిళా సంక్షేమ కార్యదర్శి, జిల్లా నోడల్ అధికారి అనితా రామచంద్రన్ అన్నారు. నల్లగొండ జిల్లా నల్లగొండ మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో ఆదివారం పథకాలను ప్రారంభించారు. నాలుగు పథకాల కింద లబ్ధిపొందిన వారికి మంజూరు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పథకాల్లో పేర్లు లేని వంటి వారు బాధపడాల్సిన అవసరం లేదని, ఇంకా అర్హులుగా ఉన్నవారిని గుర్తించి నిరంతరాయంగా పథకాలు కొనసాగిస్తామన్నారు. గ్రామంలో ఇళ్లు మంజూరు చేసిన 115మంది లబ్ధిదారులు త్వరగా ఇళ్లను నిర్మించుకోవాలని ఆరు నెలల్లో రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి గృహప్రవేశాలకు వస్తానన్నారు. ఉపాధిహామీ జాబ్‌కార్డు కలిగి నెలకు 20 రోజులు పనిచేసిన 12మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఒక్కో విడత రూ.6వేల చొప్పున వ్యవసాయ కూలీలకు అందజేయనున్నట్లు తెలిపారు. రైతుభరోసాలో భాగంగా 652మంది రైతులకు సంవత్సరానికి రూ.12వేల చొప్పున అందించనున్నట్లు తెలిపారు. రేపటి నుంచి వారి ఖాతాల్లో జమ అవుతాయన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ పేదల కళ్లలో ఆనందం కలిగినప్పుడే పండుగ అన్నారు. నాలుగు పథకాల్లో నిరుపేదలందరికీ లబ్ధి కలిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మిగతా వారికి కూడా త్వరలో మంజూరు ఉత్తర్వులు ఇస్తామని పేర్కొన్నారు. అనంతరం 115మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వులు, 90మందికి రేషన్‌కార్డులు, 12మందికి ఆత్మీయ భరోసా, 652మందికి రైతుభరోసా లబ్ధి చేకూరే పత్రాలు అందజేశారు. అంతకు ముందే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోస్గి మండలం చంద్రవంచలో ప్రారంభించిన నాలుగు పథకాల కార్యక్రమాలను ఆన్‌లైన్ ద్వారా ప్రజలు తిలకించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి శేఖర్‌రెడ్డి, మునిసిపల్ వైస్ అబ్బగోని రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవాన భువనగిరిలో రచ్చ రచ్చ

● అంబేడ్కర్ ఫొటో విస్మరించడంపై ఆందోళన ● ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద నిరసనలు ● డీసీసీ కార్యాలయం వద్ద ఫ్లెక్సీల చిచ్చు ● యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రాజకీయ వేడి


భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న నాయకులు


బీఆర్ఎస్, బీఎస్పీ, డీఎస్పీ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

భువనగిరి టౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): దేశభక్తితో జరుపుకోవాల్సిన గణతంత్ర వేడుకల వేళ భువనగిరిలో రాజకీయ అలజడి నెలకొంది. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి క్యాంపు కార్యాలయం ఎదుట నిరసనల నేపథ్యంలో అక్కడ పరిస్థితి ఉద్రిక్తత మారింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన ఫొటోను ఆ పార్టీ నాయకులు సోషల్ మీడియాలో పోస్ట్‌చేశారు. ఆ ఫొటోలో జాతీయ జెండా దిమ్మె వద్ద మహాత్మా గాంధీ ఫొటో మాత్రమే ఉండగా, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ ఫొటో లేకపోవడం రాజకీయ రగడకు దారి తీసింది. ఉద్దేశపూర్వకంగానే అంబేడ్కర్ ఫొటో ఏర్పాటు చేయలేదని, ఇందుకు ఎమ్మెల్యేనే బాధ్యత వహించాలంటూ బీజేపీ, బీఆర్ఎస్, బీఎస్పీ, డీఎస్పీ తదితర సంఘాల ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. దీంతో పోలీసులు ఆందోళనకారులను అదుపులోకి తీసుకునే క్రమంలో ఇరువర్గాల మధ్య తోపులాటలు, వాగ్వాదాలు జరిగాయి. అయినప్పటికీ పోలీసులు బలవంతంగా తరలిస్తున్న క్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలకు గాయాలయ్యాయి. ఈ క్రమంలోనే జాతీయ జెండా తాడు దిమ్మె నుంచి విడిపడటంతో జాతీయ జెండా గాలిలో వేలాడింది. దీంతో రాజ్యాంగ నిర్మాతను విస్మరించిన ఎమ్మెల్యే కుంభంకు కనీసం జాతీయ జెండా కూడా ఎగరవేయరాదంటూ ఆందోళనకారులు నినాదాలతో హోరెత్తించారు. జాతీయ జెండాను అవమానించిన ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టయ్యాక పోలీస్‌స్టేషన్‌లోనూ ఆందోళన కొనసాగించారు. వ్యక్తిగత పూచీకత్తుపై విడుదలయ్యాక పట్టణంలో నిరసన ర్యాలీలు తీశారు. బీజేపీ భువనగిరి పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగాం పాండు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు జహంగీర్, డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిరసనలు ఆందోళనలు కొనసాగాయి.

డీసీసీ కార్యాలయం వద్ద ఫ్లెక్సీల రగడ

భువనగిరి పట్టణ శివారులో ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాల ఎదురుగా ఇటీవలే ఏర్పాటు చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ఆ పార్టీలో రాజకీయ రగడకు దారి తీసింది. కార్యాలయం వెలుపల ఆలేరు నియోజకవర్గానికి చెందిన పలు మండలాల నాయకులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, అదే నియోజకవర్గానికి చెందిన డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి ఫొటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయితే ఆ ఫ్లెక్సీల్లో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఫొటో లేకపోవడంతో భువనగిరి నియోజకవర్గ కార్యకర్తలు అభ్యంతరం తెలిపారు. కొన్ని ఫ్లెక్సీల్లో ఎమ్మెల్యే కుంభం ఫొటో అసలే లేకపోవడం, మరికొన్ని ఫ్లెక్సీలు చిన్నగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఆ ఫ్లెక్సీలను భువనగిరి కార్యకర్తలు చింపివేశారు. కొంతమంది నాయకుల జోక్యంతో వివాదం తాత్కాలికంగా సద్దుమణిగినప్పటికీ రెండు నియోజకవర్గాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మధ్య ఉన్న విభేదాలు మాత్రం బహిర్గతమయ్యాయని చర్చించుకుంటున్నారు.

ట్రిపుల్‌ఆర్‌పై బీఆర్ఎస్, బీజేపీ ద్వంద్వ వైఖరి

(3వ పేజీ తరువాయి)

డాక్టర్ లక్ష్మణ్ బీఆర్ఎస్ డ్రాఫ్ట్ తీసుకొని ఎలా ఫిర్యాదు చేస్తారని నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు తాను సవాల్ చేస్తున్నానని, ఇక్కడ రాద్ధాంతం చేసిన బీఆర్ఎస్, బీజేపీ నేతలు, మీడియా సహా ఢిల్లీకి వస్తే కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీని కలిసేందుకు తాము సిద్ధమన్నారు. బీజేపీ నేతలు అలైన్‌మెంట్ మార్పిస్తే అంగీకరిస్తామని స్పష్టం చేశారు. కేంద్రం నుంచి అలైన్‌మెంట్‌కు ఒక్కసారి గెజిట్ విడుదలైతే మళ్లీ మార్చడం కుదరదనే వాస్తవం తెలిసినా, రాజకీయ ప్రయోజనాల కోసమే బీజేపీ, బీఆర్ఎస్ రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. గ్రామసభల విషయంలోనూ ప్రతిపక్షాల రాద్ధాంతం సరికాదని, తాము బీఆర్ఎస్ ప్రభుత్వంలా ఇంట్లో కూర్చొని పాలన చేయడం లేదని, ప్రజలవద్దకే వెళ్లి తామేం చేశామో చెబుతున్నామని, ఇంకా ఏం చేయబోతున్నామో వివరిస్తున్నామన్నారు. మాజీమంత్రి కేటీఆర్ ఫ్యూచర్ టెన్స్‌లో కాకుండా పాస్టెటెన్స్‌లోకి వచ్చి మాట్లాడాలని ఎద్దేవా చేశారు. ముందు ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్‌ను సభకు రప్పించి, విలువైన సలహాలు, సూచనలు ప్రభుత్వానికి ఇప్పించేందుకు బీఆర్ఎస్ నేతలు ప్రయత్నించాలని అన్నారు. సమావేశంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కే.శంకర్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

90 కిలోల నల్లబెల్లం స్వాధీనం

మర్రిగూడ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని అజలాపురం గ్రామంలో కారులో అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం, పటిక, సారాను ఎక్సైజ్ అధికారులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ ఎస్ఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం... అజలాపురం గ్రామానికి చెందిన మెగావత్ కిరణ్‌కుమార్ తన కారులో నల్ల బెల్లంతో పటిక, సారా తరలిస్తుండగా ఎక్సైజ్ అధికారులు తనిఖీ చేశారు. కారులో ఉన్న 90కిలోల నల్ల బెల్లం, ఐదు కిలోల పటిక, మూడు లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎస్ఐ తెలిపారు. తనిఖీల్లో సిబ్బంది రియాజ్ బాబా, నాగరాజు, అశోక్, జాని, నాగేశ్వర్ పాల్గొన్నారు.

ఆధార్ తిప్పలు.. ప్రజలకు అవస్థలు

● సాంకేతిక లోపం, నెట్‌వర్క్ సమస్యలతో ఆధార్ సేవలు ఆలస్యం ● రెండు, మూడు నెలల తర్వాతే అందుతున్న కార్డులు



సర్వర్ సమస్యతో భువనగిరి ఆధార్‌కేంద్రంలో వేచిఉన్న దరఖాస్తుదారులు

భువనగిరి రూరల్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): సంక్షేమ పథకాలు, బ్యాంకు లావాదేవీలు, ఉపాధి కూలీలు, రైతులు, ఇతర సమాచారం కోసం ఆధార్ కార్డు వినియోగం కీలకంగా మారింది. ఆరు గ్యారంటీల భాగంగా ప్రభుత్వం అమలు చేసిన మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తుడడంతో ఆధార్‌కార్డుకు ఎంతో ప్రాధాన్యం ఏర్పడింది. కొత్తగా ఆధార్‌కార్డు పొందాలంటే, పేరు, ఫోన్ నెంబర్‌లో మార్పులు చేర్పులు, బయోమెట్రిక్ ఐరిష్ తదితర సేవలకు ఆధార్ కేంద్రాలపైనే ప్రజలు ఆధారపడాల్సి ఉంది. ఆధార్ నమోదు కేంద్రాలు తక్కువగా ఉండడంతో సకాలంలో పనులు కాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యాదాద్రిభువనగిరి జిల్లాలో 69 మీసేవ కేంద్రాల్లో 17ఆధార్ కేంద్రాల సేవలు కొనసాగుతున్నాయి. లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గ పరిధిలో యూనియన్ బ్యాంకు, ఎస్‌బీఐ, టీజీవీబీ బ్యాంకులు ఎనిమిది కేంద్రాల ద్వారా ఆధార్ సేవలను కొనసాగిస్తున్నారు. సాంకేతిక లోపం, నెట్‌వర్క్ సమస్య కారణంగా ఆధార్ సేవలు ఆలస్యంగా అవుతుండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతినెలా రెండో, నాలుగో శనివారాల్లో బ్యాంకులకు సెలవు ఉండడంతో ఆయా బ్యాంకులో పనిచేస్తున్న ఆధార్ కేంద్రాల సేవలు నిలిచిపోతున్నాయి. భువనగిరి జిల్లా కేంద్రంలోని మీసేవ కేంద్రాల్లో ఆధార్ సేవలు అందిస్తున్నా సాంకేతిక కారణాలతో రోజుకు 35నుంచి 40 మందికి ఆధార్ సేవలు అందుతున్నాయి.

ఆధార్ కేంద్రం మూసి ఉండడంతో ఇబ్బందిగా ఉంది



ఆధార్‌కార్డులో నా పేరు తప్పుగా నమోదైంది. సరి చేయడానికి భువనగిరి బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రానికి శనివారం వచ్చాను. కేంద్రం మూసి ఉంది. సుమారు 35 కిలో మీటర్ల దూరం నుంచి వచ్చాను. నాలుగో శనివారం బ్యాంకులకు సెలవు కారణంగా అందులో పని చేస్తున్న కేంద్రాల్లో ఆధార్ సేవలు నిలిచిపోయాయి. భువనగిరి పాత బస్టాండ్ సమీపంలోని మీ సేవ కేంద్రానికి వెళ్లగా సాంకేతిక లోపంతో అక్కడ కూడా నా ఆధార్ కార్డు సవరణ కాలేదు.

● చిమ్మ మహేశ్వరి, బేగంపేట, రాజాపేట మండలం.

నాలుగు మండలాలకు మోత్కూరు కేంద్రమే దిక్కు

మోత్కూరు: యాదాద్రిభువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం), అడ్డగూడూరు, గుండాల మండలాల్లోని ఆధార్ కేంద్రాల లైసెన్స్ రెన్యూవల్ కాకపోవడం వాటిల్లో ఆధార్ నమోదు కావడం లేదు. దీంతో నాలుగు మండలాలకు మోత్కూరులోని ఆధార్ కేంద్రాలే దిక్కయ్యాయి. మోత్కూరులో యాకయ్య ఆధార్ కేంద్రంతో పాటు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో, పోస్టాఫీసులో ఆధార్ నమోదు కేంద్రాలు ఉన్నాయి. పోస్టాఫీ సులోని కేంద్రాన్ని ఇటీవలే ప్రారంభించారు. దీంతో ఆధార్‌కేంద్రాల్లో రద్దీ ఎక్కువగా ఉంటున్నది. సర్వర్ డౌన్ ఉండి వేగంగా నమోదు కావడం లేదంటున్నారు. పేరు మార్పుకు గెజిట్ ప్రకటన ఉండాలనడంతో పేరు మార్పు జరగడం లేదంటున్నారు. చిరునామా మార్పు మాత్రం సులభంగానే అవుతోంది. కొత్తగా ఆధార్ నమోదు చేసుకునే వారికి క్యూఆర్ కోడ్ ఉన్న జనన ధ్రువీకరణ పత్రం ఉంటేనే సిస్టమ్ తీసుకుంటున్నదని నిర్వాహకులు తెలిపారు. గతంలో బర్త్ సరిఫికెట్ తీసుకోనివారు ఇప్పుడు మీసేవాలో దరఖాస్తు చేసుకుని ఆర్డీవో ద్వారా బర్త్ సరిఫికేట్ తెచుకోవాల్సి వస్తుండటంతో వ్యయ, ప్రయాసలకు లోనవుతున్నారు. ఆధార్ నమోదు చేసుకున్న వారికి కూడా రెండు, మూడు మాసాల వరకు ఆధార్‌కార్డులు రావడం లేదంటున్నారు. ఎమ్మార్సీ కేంద్రాల్లో ఆధార్ నమోదు చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ అది కేవలం విద్యార్థులకు మాత్రమే నంటున్నారు. మోత్కూరు ఎమ్మార్సీలో ఆధార్ నమో దు కేంద్రాన్ని ప్రైవేటు వ్యక్తులకు కేటాయించి నెలలు గడుస్తున్నా ఎవరూ రాలేదని తెలిసింది. మోత్కూరులో ఆధార్ కేంద్రానికి రద్దీ ఎక్కువగా ఉండటంతో కొందరు రెండు, మూడు రోజులుగా తిరుగుతున్నట్టు చెబుతున్నారు.

వాడవాడలా ఘనతంత్ర వేడుకలు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన అనంతరం నల్లగొండ, యాదాద్రిభువనగిరి జిల్లాలో కలెక్టర్లు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను అధికారులు పరిశీలించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.


భువనగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు


యాదగిరికొండపై జెండా ఎగురవేస్తున్న ఈవో












భువనగిరిలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు


నల్లగొండలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు


చిన్నారులతో నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి


నల్లగొండలో ట్రాఫిక్ పోలీసుల ప్రదర్శన


భువనగిరిలో చిన్నారుల ప్రదర్శన


భువనగిరిలో శ్రీనిధి శకటం ప్రదర్శన


భువనగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్నారులు


నల్లగొండలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్నారులు


నల్లగొండలో పరేడ్ నిర్వహిస్తున్న పోలీసులు

పొలంలోకి దూసుకెళ్లిన కారు



శాలిగౌరారం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు ఒక కారు అదుపు తప్పి పొలం లోకి దూసుకెళ్లి పల్టీ కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాల నుంచి బయట పడ్డారు. ఈ సంఘటన నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం తుడిమిడి- గురజాల గ్రామ మధ్యలో మానాయి కుంట రోడ్డు మూల మలుపు వద్ద ఆదివారం సాయంత్రం జరిగింది. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. యాద్రాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలం గట్టు సింగారం గ్రామానికి చెందిన మంగిలిపెల్లి శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులతో కారులో నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం రామగిరిలో తమ బంధువుల ఇంటికి వస్తుండగా మానాయికుంట-గురజాల బ్రిడ్జి దాటి చిత్తలూరు గురజాల రోడ్డులో గురజాల వైపు మళ్లుచుండగా కారు అదుపు తప్పి పొలంలోకి దూసుకెళ్లి పల్టీ కొట్టింది. కారులో ఆరుగురు ఉండగా ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే అక్కడ ఉన్నవారు కారులో ఉన్న వారిని అద్దాలు పగులగొట్టి బయటకు లాగారు. వారు ప్రాణాలతో బయట పడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

యాదగిరికొండపై భక్తుల రద్దీ


పూజలు నిర్వహిస్తున్న అర్చకులు


సిబ్బందిని సత్కరిస్తున్న ఈవో భాస్కర్‌రావు

భువనగిరి అర్బన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామివారి దర్శనార్థం వచ్చిన ఆదివారం భక్తులతో యాదగిరికొండపై రద్దీ నెలకొంది. వారాంతపు సెలవు రోజు కావడంతో ఇష్టదైవాలను దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ప్రత్యేక, ధర్మదర్శన క్యూలైన్లు భక్తులతో ఉదయం నుంచి రాత్రి వరకు భక్తజనుల రద్దీ కొనసాగింది. ప్రధానాలయం, కల్యాణోత్సవం, వ్రత మండపాలు, ఆలయ తిరువీధులు, ప్రసాద విక్రయశాలల్లో వద్ద కూడా రద్దీ నెలకొంది. భక్తులను కొండపైకి తరలించేందుకు ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేశారు. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ.39,45,629 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఏ. భాస్కర్‌రావు తెలిపారు.

శాస్త్రోక్తంగా నిత్య పూజలు

సుప్రభాత సేవతో స్వామి అమ్మవారలను మేల్కొపిన అర్చకులు నిత్యపూజలు సంప్రదాయరీతిలో నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభువులకు అభిషేకం, అర్చనలు, ప్రాకార మండపంలో హోమం, నిత్య కల్యాణోత్సవ పర్వాలు వైభవంగా చేపట్టారు. అదేవిధంగా పాతగుట్ట స్వామిఅమ్మవారికి నిత్య పూజలు ఘనంగా నిర్వహించారు. శివాలయంలో పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామివారికి నిత్య పూజలు, రుద్రహవన పూజలు, శైవాగమరీతిలో జరిపారు. రాత్రి మహానివేదన, శయనోత్సవాలతో ఆలయ ద్వారబంధనం చేశారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని సినీ స్టంట్ మాస్టర్లు రామ్-లక్ష్మణ్ దర్శించుకున్నారు.

యాదాద్రి తిరుమల పేరుతో వెబ్‌సైట్

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహాడి ప్రధానాలయం వెబ్‌సైట్‌ను 'యాదాద్రి తిరుమల' పేరిట మార్చేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు ఈవో భాస్కరరావు తెలిపారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం యాదగిరిగుట్ట కొండపై ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్ట, స్వర్ణగిరి ఆలయాలకు సంబంధించిన ఆన్‌లైన్ వెబ్‌సైట్‌తో భక్తుల్లో అయోమయం నెలకొందని, స్వర్ణగిరికి సంబంధించిన వెబ్ సైట్‌ను తొలగింపునకు నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇరు ఆలయాలకు సంబంధించిన వెబ్‌సైట్లు 'యాదాద్రి'తో ప్రారంభమైనందున నమోదులో భక్తులు ఆయోమయానికి లోనై ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో యాదగిరిగుట్ట యాదాద్రిగా పిలవటంతో యాదాద్రి వెబ్‌సైట్ అందేబాటులోకి వచ్చిందని, ప్రస్తుతం అదే పేరుతో స్వర్ణగిరికి సంబంధించిన వెబ్‌సైట్ ఆన్‌లైన్‌లో ఉండటంతో భక్తులు తికమకకు గురవుతున్నారని చెప్పారు. వారి వెబ్‌సైట్ తొలగింపు కోసం స్వర్ణగిరి ఆలయ నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా ఉన్నారని, ఇదే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు. వచ్చే నెల 23వ తేదీన యాదగిరి గుట్ట క్షేత్రంలో సీఎం రేవంత్‌రెడ్డి మహాకుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు, ఇందుకోసం ఫిబ్రవరి 19వ తేదీ నుంచి ప్రత్యేక పూజలు చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తోడ్పాటుతో క్షేత్ర సందర్శనకు విచ్చేస్తున్న భక్తులకు కావాల్సిన వసతులు (పాత ఆచారాలు) పునరుద్ధరించినట్లు వివరించారు. ఆలయ ఈఈ దయాకర్‌రెడ్డి సహకారంతో 23,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో జర్మనీ టెక్నాలజీ ఫ్యాబ్రిక్ షెడ్లు అందుబాటులోకి తెచ్చామన్నారు. క్షేత్ర సందర్శనకు వచ్చిన భక్తులకు మూడు వ్యవస్థలు (శానిటేషన్, మరుగుదొడ్లు, మంచినీటి వసతి) ఉన్నాయన్నారు.

హోంగార్డుగా ఇదే నా చివరి సెల్యూట్


జెండా ఆవిష్కరిస్తున్న హోంగార్డు వెంకన్న

నార్కట్‌పల్లి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఆ హోంగార్డు మరో నెలలో ఉద్యోగ విరమణ చేయనుండగా, ఎస్ఐ తీసుకున్న నిర్ణయంతో అందరూ భావోద్వేగానికి గురయ్యారు. 30 సంవత్సరాలుగా ఆయన చేసిన సేవకు గుర్తింపు ఇచ్చేలా రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ పతకాన్ని ఆవిష్కరింప జేయించారు. ఆదివారం నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లిలో ఈ సంఘటన జరిగింది. పోలీస్ స్టేషన్ భవనంపై జాతీయ పతాకా విష్కరణకు సిబ్బంది ఏర్పాట్లు చేశారు. ప్రోటోకాల్ ప్రకారం ఉదయం సమయంలో ఎస్ఐ క్రాంతి కుమార్ జాతీయ పతాకావిష్కరణ చేయాల్సి ఉంది. ఆ సమయంలో అక్కడే ఉన్న హోంగార్డు వెంకన్నతో పతాకాన్ని ఆవిష్కరింజే యించటంతో ఆయన భావోద్వేగానికి గురయ్యాడు. హోంగార్డుగా జాతీయ పతాకానికి ఇదే తన చివరి సెల్యూట్ అంటూ చమర్చిన కళ్లతో భావోద్వేగం చెందాడు.

కందుల కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలి

మోత్కూరు, జనవరి 26(ఆంధ్రజ్యోతి): కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు కోరారు. యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో రైతు సేవా సహకార సంఘం ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రంలో అమ్ముకుని ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలు రూ.7,550 పొందాలన్నారు. రైతులు తమ పంటలను ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ సారి కంది పంట తక్కువగా ఉన్నందున అధికారులు రైతులు కందులు ఈ కేంద్రానికి తెచ్చి అమ్ముకునేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్, సింగిల్ విండో చైర్మన్లు నూనె ముంతల విమలవెంకటేశ్వర్లు, పేలపూడి వెంకటేశ్వర్లు, మార్కెట్ వైస్‌చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, పోచం జగన్నాధం, ఎండి.సమీరొద్దీన్, సోమ వెంకటేశ్వర్లు, బుస్స రవి, మార్కెట్ కార్యదర్శి ఉమామహేశ్వర్‌రావు, సంఘం సీఈవో కె.వరలక్ష్మీ, మార్క్‌ఫెడ్ సూపర్‌వైజర్ వీరస్వామి ఉన్నారు.

మాకు జీతాలేవి సారూ..



ధర్నా చేస్తున్న మల్టీపర్పస్ ఉద్యోగులు(ఫైల్)

- నాలుగు నెలలుగా జీతాలు అందక మల్టీ పర్పస్ ఉద్యోగుల వెతలు
- ఏళ్లతరబడి పనిచేస్తున్నా పర్మినెంట్ కావడం లేదని ఆవేదన
- నెలనెలా జీతాలు అందిస్తామని ప్రభుత్వం ప్రకటన
- అమలు కావడం లేదని కార్మిక సంఘాల ఆరోపణ

దేవరకొండ, జనవరి 26(ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ల సమస్యలు పరిష్కారం కావడంలేదు. చాలీ, చాలని వేతనాలతో ఉద్యోగ భద్రతలేక, పూట గడవక వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నల్లగొండ జిల్లాలోని 864 గ్రామపంచా యతీల్లో 3,222 మంది మల్టీపర్పస్ వర్కర్లు పని చేస్తున్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రూ.2వేల నుంచి రూ.3 వేల వరకు జీతాలు ఉండేవి. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వేతనాలు పెంచాలని, పర్మినెంట్ చేయాలని మల్టీపర్పస్ వర్కర్లు 40 రోజులపాటు ఆందోళనలు, సమ్మెలు, దీక్ష చేశారు. దీంతో ప్రభుత్వం స్పందించి మల్టీపర్పస్ ఉద్యోగులకు రూ.8,500 వేతనాలు పెంచింది. ఆ తర్వాత 2018లో ఒక్కొక్కరికి మరో వెయ్యి రూపాయలు పెంచడంతో ప్రస్తుతం గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు రూ.9,500 వేతనం అందిస్తున్నారు. చాలీ, చాలని వేతనాలతో పూట గడవడం భారమైందని, పనిభారం అధికమైందని మల్టీపర్పస్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామాల్లో నీటిసరఫరా, పారిశుధ్యం, విద్యుత్ పనులు, ట్రాక్టర్ డ్రైవర్లుగా, చెత్త సేకరణ వంటి పనులను మల్టీపర్పస్ ఉద్యోగులు చేపడుతున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి సీతక్క గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ ఉద్యోగులకు నెల, నెలా వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ నాలుగు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, వేతనాలు రాకపోవడంతో పూటగడవడమే భారమైందని, పిల్లల చదువులు, కుటుంబ పోషణ ఇబ్బందులు పడుతున్నామని మల్టీపర్పస్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మల్టీపర్పస్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రతలేదని, పంచా యతీ కార్యదర్శి, సర్పంచ్‌లకు నచ్చకుంటే తొలగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న మల్టీప ర్పస్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలు పెంచి నెల, నెలా అందజేయాలని గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు కోరుతున్నారు.

మల్టీపర్పస్ ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు

- నెలకు రూ.26వేల వేతనం ఇవ్వాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి.
- చదువుకున్న కార్మికులు, కారోబార్‌లను, బిల్‌కలెక్టర్‌లను పంచాయతీ కార్యదర్శులు, మూడో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి.
- సంవత్సరానికి నాలుగు జతల యూనిఫాం, సబ్బులు, గ్లౌజులు, మాస్కులు అందించాలి.
- మృతిచెందిన గ్రామపంచాయతీ కార్మికుల స్థానంలో వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలి.
- మృతిచెందిన గ్రామపంచాయతీ కార్మికులకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలి. కార్మికుల పిల్లలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించాలి.
- ఇంటి స్థలం, డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇవ్వాలి.

25 ఏళ్లుగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్నాను



25 ఏళ్లుగా గ్రామపంచాయతీ వర్కర్‌గా పనిచేస్తున్నాను. రూ.500 జీతం నుంచి పనిచేస్తున్నాను. నెల, నెలా జీతంరాక పనిభారం అధికమై ఇబ్బందులుపడుతున్నా, మా సమస్యలను పరిష్కరించాలి.

\- వీరయ్య, ముదిగొండ గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్

నెల నెలా జీతాలు అంద జేయాలి



15 సంవత్సరాలుగా గ్రామపంచాయతీ వర్కర్‌గా పనిచేస్తున్న. ప్రస్తుతం రూ.9500 వేతనం ఇస్తున్నారు. కుటుంబ పోషణ భారమైంది. పిల్లల చదువులు, భర్త అనారోగ్యంతో ఉండడంతో మందులకే డబ్బులు సరిపోవడంలేదు. పర్మినెంట్ చేసి నెల, నెల జీతాలు అందజేయాలి.

\- పండ్ల అంజమ్మ, కొండభీమనపల్లి గ్రామపంచాయతీ వర్కర్

ఉద్యోగ భద్రత కల్పించాలి



ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా మల్టీపర్పస్ ఉద్యోగులకు ప్రతినెలా 1వ తేదీన వేతనాలు ఇవ్వాలి. నెలకు రూ.26 వేల వేతనం ఇచ్చి, ఉద్యోగ భద్రత కల్పించాలి.

\- నూనె రామస్వామి, గ్రామపంచాయతీ మల్టీపర్పస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు(ఏఐటీయూసీ)

నల్లగొండ వాసికి శౌర్యచక్ర అవార్డు

మర్రిగూడ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం ఎరగండ్ల పల్లి గ్రామానికి చెందిన కుక్కడపు శ్రీనివాస్‌గౌడ్ నేషనల్ ఇన్వస్టిగేషన్ ఏజెన్సీలో ఎస్ఐగా పనిచేస్తున్నారు. ప్రాణాలకు తెగించి ఐఎస్ఐ తీవ్రవాదులను పట్టుకునే ప్రయత్నంలో ఎదురుకాల్పుల్లో తీవ్రంగా గాయపడ్డారు. అతని ధైర్యాన్ని శౌరచక్ర అవార్డును(సెంట్రల్ హోం మినిస్టరీ) ఇంటలిజెన్స్ అవార్డును గణతంత్ర దినోత్సవం సందర్భంగా గౌవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ నుంచి అవార్డు అందుకున్నారు.

ప్రతిభకు పురస్కారం

ఉత్తమ సేవలకు ప్రశంసలు అందుకున్న ఉద్యోగులు



కలెక్టర్ ఇలాత్రిపాఠి, ఎస్పీల నుంచి ఉత్తమ అవార్డు అందుకుంటున్న నల్లగొండ మునిసిపల్ కమిషనర్ ముసాక్ సయ్యద్ అహ్మద్



మోతీలాల్, ఏవో, కలెక్టరేట్ | వై. అశోక్‌రెడ్డి, ఆర్డీవో, నల్లగొండ | శివరాంరెడ్డి, డీఎస్పీ, నల్లగొండ | రాజశేఖర్‌రెడ్డి, సీఐ, వన్‌టౌన్, నల్లగొండ | హరిబాబు, తహసీల్దార్, మిర్యాలగూడ | డీ.ప్రసాద్ కలెక్టరేట్ సీసీ | శ్రీనివాస్, డీఎంహెచ్‌వో, నల్లగొండ | డాక్టర్ అనిత, జనరల్ ఆస్పత్రి | జవహర్‌లాల్, తహసీల్దార్, దామరచర్ల | వెంకటేశ్వర్లు, ముఖ్య ప్రణాళికాధికారి



గీత, వెటర్నరీ సూపరింటెండెంట్, నల్లగొండ | లావణ్య, ఎంవీఐ, నల్లగొండ | శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ, ఇరిగేషన్ | దేవ్‌సింగ్, తహసీల్దార్, నాంపల్లి | బాలరాజ్‌రెడ్డి, ఎంపీడీవో, కొండమల్లేపల్లి | వై.దీప్తి, ఏఈఈ, మిషన్ భగీరథ, నల్లగొండ | రామకృష్ణ సీనియర్ అసిస్టెంట్, ఆర్డీవో, నల్లగొండ | వెంకట్, సీనియర్ అసిస్టెంట్, ఆర్డీవో, నల్లగొండ | ఆనంద్, జూనియర్ అసిస్టెంట్, కేతేపల్లి | లక్ష్మణ్, సబార్డినేట్, ఆర్డీవో, నల్లగొండ



ఆర్.భిక్షమాచారి, అసిస్టెంట్, ప్రోగ్రామ్ ఆఫీసర్, డీఈవో ఆఫీస్ | పి.శంకర్, ఏఈ, పీఆర్, దేవరకొండ | శైలజ, అసిస్టెంట్ మునిసిపల్ కమిషనర్, నల్లగొండ | ఎండీ ఖమ్రుద్దీన్, టైపిస్ట్, రిజిస్ట్రేషన్ శాఖ | విజయ్‌కృష్ణ, డీసీవో కార్యాలయం | శ్రీనునాయక్, సీనియర్ అసిస్టెంట్ మర్రిగూడ, | హరీష్, ఆపరేటర్, నల్లగొండ మునిసిపాలిటీ | వెంకట్, కలెక్టర్ డ్రైవర్, నల్లగొండ | ఎంపీవో, సుమలత, కనగల్ | బొడ్డుపల్లి కరుణ, సీఆర్‌పీ, జడ్పీహెచ్‌ఎస్ గుడిపల్లి | రఘుపతిరెడ్డి, కానిస్టేబుల్, ఐబీ | మధు, కానిస్టేబుల్, ఏఆర్ | యాకుబ్ పాషా, డ్రైవర్, కలెక్టరేట్



మల్లేశ్, ఫొటోగ్రాఫర్, ఐఅండ్‌పీఆర్ | సునీత, వైద్య ఆరోగ్య శాఖ | కానిస్టేబుల్ నల్లగొండ | డి.శంకర్, ఆపరేటర్, ట్రైబల్ వెల్ఫేర్ | పాండు, ఏవో, పీఏపల్లి

జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు అవార్డులు ప్రదానం చేశారు. ఆదివారం గణతంత్ర వేడుకల సందర్భంగా జిల్లాకేంద్రంలో అవార్డులతోపాటు ప్రశంసాపత్రాలు అందజేశారు. కలెక్టర్ ఇలాత్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్రపవార్ సిబ్బందికి అవార్డులు ప్రదానం చేశారు. జిల్లాలోని కిందిస్థాయి ఉద్యోగుల నుంచి ఉన్నతస్థాయి ఉద్యోగుల వరకు వారు, వారి కుటుంబ సభ్యులు పరేడ్ గ్రౌండ్‌కు చేరుకోవడంతో సందడి నెలకొంది. అవార్డుల ప్రదానం అనంతరం కలెక్టర్ ఇలాత్రిపాఠి మాట్లాడుతూ ఉద్యోగులు నిబద్ధతతో పనిచేస్తేనే గుర్తింపు వస్తుందన్నారు. అన్నిశాఖల సమన్వయంతోనే సంక్షేమ పథకాల అమలు సాధ్యమవుతుందన్నారు. ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసులకు ఉత్తమ సేవా పురస్కారాలు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో నల్లగొండ తాజా మాజీ మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసం అభివృద్ధి, సంక్షేమ పథకాలు



జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో జెండావిష్కరణ చేస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి

(ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్)

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, వివిధ పార్టీ కార్యాలయాలు, వివిధ సంస్థలు రిపబ్లిక్ డేను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయగీతాన్ని ఆలపించారు. అదే విధంగా కలెక్టరేట్‌లో కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అదేవిధంగా జడ్పీ కార్యాలయంలో సీఈవో ప్రేమ్ కరణ్‌రెడ్డి జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. నాగార్జున సహకార హౌజింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిపబ్లిక్ డేను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ యామ కవితదయాకర్, సొసైటీ అధ్యక్షుడు నాంపల్లి మనోహర్, ఉపాధ్యక్షులు సోమిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పారేపల్లి శ్రీనివాస్, సోమయ్య, గుండా రాము పాల్గొన్నారు. టీడీపీ కార్యాలయంలో నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మల మదుసూదన్ రెడ్డి, గుండు వెంకటేశ్వర్లు, కూరెళ్ల విజయ్‌కుమార్, ఆకునూరి సత్యనారాయణ, చంద్రశేఖర్, ఇస్తారి, సిద్దిక్, నర్సింహారావు, నాగరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని అన్ని మండలాలలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద వద్ద త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయగీతాన్ని ఆలపించారు.

● గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్, వీరెల్లి చంద్రశేఖర్, ఫ్లోర్‌లీడర్, నూకల నర్సింహారెడ్డి, రావెళ్ల కాశమ్మ పాల్గొన్నారు.

● నార్కట్‌పల్లి మండలవ్యాప్తంగా రిపబ్లిక్ డేను ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల వద్ద త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. తహసీల్దార్ ఎల్.వెంకటేశ్వర్‌రావు, ఎంపీడీవో కే.ఉమేశ్‌చారి, ఎస్ఐ క్రాంతికుమార్, ఎంఈవో నర్సింహ తదితరులు తమ తమ కార్యాలయాల ఎదుట జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

● తిప్పర్తిలో మండల కేంద్రంలో మాజీ జడ్పీటీసీ తండు సైదులుగౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.

● కేతేపల్లి మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఎన్.మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, ఎస్ఐ ఎ.శివతేజగౌడ్, రైతు వేదిక వద్ద ఏవో బి.పురుషోత్తంలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

● చిట్యాల మండలంలోని పలు గ్రామాల్లో జాతీయ జెండాను ఎగుర వేసి మిఠాయిలు పంపిణీ చేశారు. పాఠశాలలల్లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.



మిర్యాలగూడలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్

● గట్టుప్పల్‌లో నిర్వహించిన కార్యక్రమాల్లో తహసీల్దార్ రాములు, పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్ఐ వెంకట్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు.

● శాలిగౌరారంలో నిర్వహించిన కార్యక్రమాల్లో తహసీల్దార్ పి.యాదగిరి, ఎంపీడీవో సుధాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ తాళ్లూరి మురళి, ఏఎస్ఐ వెంకటయ్య పాల్గొన్నారు.

● కట్టంగూరు మండలంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీవో జ్ఞానప్రకాశ్‌రావు, పీహెచ్‌సీలో వైద్యాధికారి శ్వేత, పోలీస్‌స్టేషన్‌లో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

● నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెంలో గల తన తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వేముల వీరేశం జాతీయ జెండాను ఎగురవేశారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఎమ్మెల్యే వీరేశం జెండాను ఎగురవేశారు. కార్యక్రమాల్లో మార్కెట్ చైర్‌పర్సన్ గుత్తా మంజుల, మునిసిపల్ కమిషనర్ బాలాజీ, సీఐ రాజశేఖర్, తహసీల్దార్ తహసీల్దార్ జమీరుద్దీన్, ఎంపీడీవో ఎంపీడీవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

● మర్రిగూడలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎంపీడీవో మున్నయ్య, ఇన్‌చార్జి తహసీల్దార్ తారక్‌రామన్, సీఐ నవీన్‌కుమార్, ఎస్ఐ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

● నాంపల్లి మండలంలో నిర్వహించిన వివిధ పార్టీల నాయకులు కత్తి రవీందర్ రెడ్డి, నక్క చంద్రశేఖర్ జాతీయ పతకాలను ఆవిష్కరించారు.



టీడీపీ కార్యాలయంలో జెండావిష్కరణ చేస్తున్న శేఖర్‌రెడ్డి



బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జెండావిష్కరణ



న్యాయవాది ఏపిరెడ్డి సుమశ్రీకి అవార్డు అందజేస్తున్న సంపూర్ణఆనంద్

నేడు జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ

చండూరురూరల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఏపీవో శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో తేదీ. 01.04.2023 నుంచి 31.03.2024 వరకు జరిగిన పనులపై 14వ విడత సామాజిక తనిఖీ తేది. 27.01.2025 సోమవారం రోజున ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ప్రజావేదిక నిర్వహించనున్నట్లు తెలిపారు.

కుమ్మరి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

చిట్యాల, జనవరి 26(ఆంధ్రజ్యోతి): చిట్యాలలోని భవానీ కుమ్మరి సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా తాడూరి చంద్రం, అధ్యక్షుడు అరూరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి రాదారపు గిరి, కోశాధికారి మల్లేష్, ఉపాధ్యక్షులు బాలకృష్ణ, సతీష్, సహాయ కార్యదర్శులుగా వెంకన్న, రాజు ఎన్నికయ్యారు.

ధర్నాను విజయవంతం చేయాలి

శాలిగౌరారం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా కేంద్రంలో క్లాక్ టవర్ సెంటర్‌లో ఈ నెల 28న జరిగే రైతు మహాధర్నాను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మామిడి సర్వయ్య, కట్టా వెంకట్‌రెడ్డి, చాడ హతీష్‌రెడ్డి, చంద్రమౌళి, శేఖర్‌బాబు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు అందజేస్తాం

● నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, కేతేపల్లి, కట్టంగూరు, మర్రిగూడ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చారని, నేడు రేవంత్‌రెడ్డి పాలనలో ఇళ్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో వీరేశం పాల్గొని మాట్లాడారు. నకిరేకల్ మండలం నెల్లిబండ గ్రామంలో ఆదివారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల, ఇందిరమ్మ ఉత్తర్వులను లబ్ధిదారులకు ఆయన అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ చెవుగోని రజిత శ్రీనివాస్‌గౌడ్, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్‌కుమార్, తహసీల్దార్ జ మీరుద్దీన్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏవో జానిమియా, ఏపీవో రమణయ్య, టీపీసీసీ మేనిఫెస్టో సభ్యుడు చామల శ్రీనివాస్, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజార్ల శంభయ్య, పంచాయతీ కార్యదర్శి సరస్వతి, మాజీ ఎంపీటీసీ శేఖర్‌రెడ్డి, నాయకులు రాఘవులు, పుల్లయ్య పాల్గొన్నారు.

● కేతేపల్లి మండలంలోని ఇప్పలగూడెం గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే వేముల వీరేశం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుత్తా మంజుల, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్, మండల ప్రత్యేక అధికారి జి.హరీష్, మార్కెట్ డైరెక్టర్లు ఎస్‌కె.లతీఫ్, బయ్య ముత్తయ్య, మాజీ ఎంపీటీసీలు ఎడ్ల సంధ్య, సుందర్, తహసీల్దార్ ఎన్. మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, ఏవో పురుషోత్తం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాసయాదవ్ పాల్గొన్నారు.

● కట్టంగూరు మండలంలోని భాస్కర్లబాయి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో సంక్షేమ పథకాలకు అర్హులైన వారికి ఆయన ప్రొసిడింగ్ కాపీలను ఎమ్మెల్యే వేముల వీరేశం అందజేసి మాట్లాడారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని వీరేశం అన్నారు. రేషన్‌కార్డులు 39 మంది, రైతుభరోసా 150, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 22, ఇందిరమ్మ ఇళ్లు 75మంది లబ్ధిదారులుగా గుర్తించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు సుంకరబోయిన నర్సింహ, మాద యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, మండల ప్రత్యేకాధికారి కోటేశ్వర్‌రావు, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో జ్ఞానప్రకాశ్‌రావు, డీటీ సుకన్య, ఆర్ఐ కుమార్‌రెడ్డి, ఎంపీవో పాల్గొన్నారు



చిట్యాల మండలం వట్టిమర్తిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

● శాలిగౌరారంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించి లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈఈ మండల స్పెషల్ ఆఫీసర్ మాన్యానాయక్, తహసీల్దార్ యాదగిరి, ఎంపీడీవో సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, బండపెల్లి కొమరయ్యగౌడ్, మాదగోని అంజయ్య, ఎంపీవో పద్మ, ఏవో పాల్గొన్నారు.

● మర్రిగూడలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో మున్నయ్య, ప్రత్యేకాధికారి వేణుగోపాల్ లబ్ధిదారుకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డీటీ తారక్‌రామన్, ఎంపీవో రవి, ఏవో హేమలత పాల్గొన్నారు.

ఆర్థిక క్రమశిక్షణ లేకనే నష్టాలు

నల్లగొండ రూరల్: భారత దేశంలో ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడం వల్ల ఆర్థికంగా నష్టపోతున్నారని ఫైనాన్షియల్ అడ్వయిజర్, ఇన్వెస్టర్, బిజినెస్ సైకాలజిస్టు కె. కృష్ణచైలాస్ అన్నారు. పట్టణంలోని మనోరమలో హోటల్‌లో ఆదివారం స్టాక్ మార్కెట్‌లో డబ్బులు సంపాదించడం ఎలా అన్న అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. స్టాక్ మార్కెట్‌లో సరైన అవగాహన ఉండి, నాలెడ్జ్‌ని పెంపొందించుకుంటూ క్రమశిక్షణతో ముందుకుపోతే మంచి లాభాలు సంపాదించుకోవచ్చని అన్నా రు. శరీరంలో రక్తం ఎంత ముఖ్యమో వ్యక్తికి డబ్బులు అంతే ముఖ్యమని పేర్కొన్నారు. అని అన్నారు. ఏదైనా ఆస్తులు కొనేప్పుడు ధరను కాకుండా దాని విలువను చూడాలని సూచించారు. షేర్ మార్కెట్‌పై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలు ఉదాహరణలతో పవర్ పాయింట్ ద్వారా అవగాహన కలిగించారు.

ఎయిడ్స్ నియంత్రణ సంస్థకు ప్రతిభ పురస్కారాలు

నల్లగొండ: రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అత్యంత ప్రతిభ కనబరిచిన వివిధ రంగాల సిబ్బందికి ప్రతిభ పురస్కారాలు ప్రాజెక్టు డైరెక్టర్ కె.హైమావతి అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచడంతో ఐసీటీసీ జీజీహెచ్ నల్లగొండకు ప్రథమ, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సూర్యాపేట ఏఆర్‌సిటీ కేంద్రానికి రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి లభించిందని జిల్లా ప్రాజెక్టు అధికారి సుధాకర్ తెలిపారు.

రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రభుత్వం కృషి

(3వ పేజీ తరువాయి)

మార్చేందుకు రూ.870కోట్లను ప్రభుత్వం మంజూరు చేయగా, పనులు పలు దశల్లో ఉన్నాయన్నారు. పట్టణంలో లతీఫ్‌సాబ్ గుట్ట, బ్రహ్మంగారి మఠం, శివాలయం గుట్ట ఘాట్ రోడ్డు నిర్మాణానికి రూ.140 కోట్లను మంజూరు చేసిందన్నారు.

● బ్రాహ్మణ వెల్లంల, ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, రిజర్వాయర్ పనులు పూర్తయ్యాయని, సాగర్ ప్రాజెక్టు పరిధిలో ఎడమ కాల్వ ద్వారా జిల్లాలో 1.46లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోందన్నారు. దీంతో 8 మండలాలకు లబ్ధి చేకూరిందన్నారు. ఏఎమ్మార్పీ, ఎస్ఎల్‌బీసీ, హెచ్ఎల్‌సీ, ఎల్ఎల్‌సీ కాల్వల ద్వారా 3లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు.

● అర్హులైన పేదలకు గృహజ్యోతి పథకం కింద 200యూనిట్లలోపు విద్యుత్ వాడే వినియోగదారులందరికీ జీరో బిల్లులు జారీ చేశామన్నారు. ఇప్పటి వరకు 2,35,628 లబ్ధిదారులకు రూ.65.24కోట్ల మేర లబ్ధి చేకూరిందన్నారు.

● 2024-25 ఆర్థిక సంవత్సరంలో 5,468 కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లు ఇచ్చామని, రూ.86.81కోట్లతో 35 విద్యుత్ ఉప కేంద్రాలు మంజూరు చేశామన్నారు.

● శాంతిభద్రత పరిరక్షణలో పోలీస్‌శాఖ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని ప్రజలోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో మహిళా రక్షణకు మూడు షీటీంలు సమర్థంగా పనిచేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఎస్పీ శరత్ చంద్రపవార్, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నాగార్జునసాగర్ బాల కేంద్రానికి చెందిన 65మంది విద్యార్థులు 'ఏ దేశ మేగినా.. ఎదుకాలిడినా' దేశభక్తి గీతం, పట్టణంలోని డీవీకే రోడ్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 50మంది విద్యార్థులు 'వందనం..వందనం భారతీ జననం' దేశభక్తి గీతానికి నృత్యం చేశారు. ఎల్లారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 45మంది విద్యార్థులు సైరా నరసింహారెడ్డి, నల్లగొండ శ్రీఅభినయ కూచిపూడి నాట్య శిక్షణకు చెందిన 45 మంది విద్యార్థులు దేశ్ రంగీలా పాటపై ప్రదర్శించిన నృత్యం ఆకట్టుకుంది. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కలెక్టర్ మెమొంటోలు అందజేశారు.

ఆకట్టుకున్న శకటాలు

పలు ప్రభుత్వ శాఖలలు ప్రదర్శించిన శకటాలు ఆకట్టుకున్నాయి. రవాణా, వ్యవసాయశాఖ, ఉద్యానవనం, వైద్య, ఆరోగ్యం, 108, 102, 1097, గ్రామీణాభివృద్ధిశాఖ, పోలీస్‌శాఖ, ట్రాఫిక్, మత్స్యశాఖ, బాలరక్ష, రోడ్డు సేఫ్టీపై రూపొందించిన చెందిన శకటాలు ఆకట్టుకున్నాయి.

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 84

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.117	190	210
సూర్యాపేట	రూ.125	180	210
నల్లగొండ	రూ.130	180	200

ఉష్ణోగ్రత గరిష్ఠం 29.5 కనిష్ఠం 17.0



నల్లగొండ మండలం గుండ్లపల్లిలో మంజూరు పత్రాన్ని లబ్ధిదారురాలికి అందజేస్తున్న ప్రత్యేకాధికారి అనితా రామచంద్రన్, కలెక్టర్ ఇలా త్రిపాఠి

సంక్షేమ పథకాలు

నిరంతరం సాగుతాయి

- అర్హులందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు
- ఇంకా అర్హులుంటే గుర్తించి పథకాలందిస్తాం
- జిల్లా ప్రత్యేకాధికారి అనితారామచంద్రన్
- అట్టహాసంగా నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభం

నల్లగొండ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు నిరంతరాయంగా కొనసాగుతాయని జిల్లా ప్రత్యేకాధికారి, సీనియర్ ఐఏఎస్ అధికారి అనితారామచంద్రన్ అన్నారు. ఆదివారం మండలంలోని గుండపల్లి గ్రామంలో రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను అట్టహాసంగా ప్రారంభించి లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు పంపిణీ చేశారు. లబ్ధిదారులు త్వరగా ఇళ్లను నిర్మించుకోవాలని, ఆరు నెలల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి గృహ ప్రవేశానికి వస్తానని అన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, పేదల కళ్లలో ఆనందం కలిగినప్పుడే నిజమైన పండుగన్నారు. •4లో..



పథకాలతో పేదల కళ్లలో ఆనందం

- త్వరలో సన్న బియ్యం పంపిణీ
- రాష్ట్రంలో పారదర్శక పాలన
- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మేమున్నామనే

భరోసా కల్పిస్తాం



- నల్లగొండలో రేపు మహాధర్నా
- రైతులకిచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలం
- రైతుభరోసా విషయంలో పట్టపగలే మోసం
- కోర్టు ఉత్తర్వుల ప్రకారం 11 నుంచి 2గంటల వరకు ధర్నా
- 'ఆంధ్రజ్యోతి'తో మాజీ మంత్రి జగదీ‌ష్‌రెడ్డి

తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైంది.. రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు.. బీఆర్ఎస్‌కు మొదటి నుంచి ఆయువుపట్టుగా నిలిచిన రైతాంగం కష్టాల్లో ఉన్నప్పుడు వారికి ఊరట కలిగించాలని, వారి తరపున ప్రభుత్వంపై పోరాడేందుకు మేమున్నామనే భరోసా కల్పించేందుకే మంగళవారం నల్లగొండలో రైతుమహాధర్నా నిర్వహిస్తున్నాం.. అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీ‌ష్‌రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండలో నిర్వహించే మహాధర్నా నేపథ్యంలో ఆదివారం 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలు వివరించారు.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)

వ్యవసాయరంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేసిన ప్రభుత్వ వైఖరిని ఈ మహాధర్నాలో ఎలుగెత్తి చాటుతాం. రాష్ట్రంలో తిరోగమనంలోకి వచ్చిన వ్యవసాయరంగ పరిస్థితిని ప్రజలకు వివరిస్తాం. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు ఈ మహాధర్నాకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తారు.

రైతులకిచ్చిన హామీలన్నీ అసంపూర్ణమే

ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం రుణమాఫీ

- మిగతా 4వ పేజీలో...



జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి



పోలీసుల గౌరవ వందనం స్వీకరించి మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి



రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు

ప్రభుత్వం కృషి

- రైతుభరోసా సహాయం రూ.12వేలకు పెంపు
- కొత్త రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
- ప్రతీ నియోజకవర్గానికి 3,500 ఇళ్లు
- రహదారుల అభివృద్ధికి నిధులు
- కలెక్టర్
- ఘనంగా గణతంత్ర దినోత్సవం

నల్లగొండ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రం ఆవిర్భవించి పదిన్నర ఏళ్ల పూర్తయ్యాయని, రాష్ట్ర ప్రజల బంగారు భవిష్యత్తు కోసం పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలుచేస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతకాన్ని కలెక్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే జరిగిందని తెలిపారు. ప్రణాళికాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 4,276ఎన్యుమరేషన్ బ్లాక్‌లుగా విభజించి 4,060 మంది ఎన్యుమరేటర్‌లు, 409మంది సూపర్‌వైజర్ల ద్వారా సర్వే పూర్తి చేశామన్నారు. ఈ సర్వే ద్వారా 5,11,638 కుటుంబాల సమగ్ర సమాచారాన్ని సేకరించామన్నారు.

- ప్రభుత్వం రైతుభరోసా సహాయాన్ని ఎకరాకు రూ.10వేల నుంచి రూ.12వేలకు పెంచిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 11,90,836ఎకరాల భూమిని సాగు యోగ్యమైనదిగా గుర్తించామన్నారు.
- నిరుపేదలను గుర్తించి కొత్త రేషన్‌కార్డు దరఖాస్తులు, అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులందరినీ చేర్చడంతో పాటు కొత్త కార్డులు జారీ చేస్తున్నామన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అన్నారు.
- ప్రభుత్వం నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున సొంత స్థలం ఉన్న పేదలు ఇంటిని నిర్మించుకునేందుకు రూ.5లక్షల ఆర్థిక సాయం అందించనుందన్నారు. జిల్లాలో ప్రజాపాలన ద్వారా 4,31,731మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. అందులో 1,97,890 ప్రాథమిక దరఖాస్తుదారుల జాబితాను రూపొందించి వార్డు సభల్లో చదివామన్నారు. లబ్ధిదారులకు రూ.5లక్షల ఆర్థిక సాయాన్ని నాలుగు దశల్లో ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు.
- ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి 48 గంటలలోనే మహాలక్ష్మి పథకం కింద మహిళలు, ట్రాన్స్‌జెండర్‌లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 3.75కోట్ల మంది ఉచిత ప్రయాణంతో రూ.165.9కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. మహాలక్ష్మి పథక కింద రూ.500కే వంట గ్యాస్ సిలిండర్‌ను అందిస్తున్నామన్నారు.
- రుణమాఫీ కింద 2,33,981మంది రైతులకు రూ.2,044.83కోట్లు రుణమాఫీ జరిగిందన్నారు. రైతుబీమా కింద ఈ ఏడాది ఇప్పటి వరకు 471మంది రైతులకు సంబంధించి వారి నామినీలకు రూ.23.55కోట్లు చెల్లించామన్నారు.
- జిల్లాలో రహదారులు, సింగిల్ లేన్ నుంచి డబుల్ లేన్ వరకు, డబుల్ లేన్ నుంచి నాలుగు లేన్లుగా..

- మిగతా 6వ పేజీలో...

ట్రిపుల్‌ఆర్‌పై బీఆర్ఎస్,బీజేపీ

ద్వంద్వ వైఖరి

- రాద్ధాంతం చేస్తున్న ఆ పార్టీ నేతలు ఢిల్లీకి వచ్చి కేంద్రమంత్రిని కలవాలి
- భువనగిరి ఎంపీ చామల



నల్లగొండలో విలేకరులతో మాట్లాడుతున్న కిరణ్‌కుమార్‌రెడ్డి

నల్లగొండ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రీజనల్ రింగురోడ్డు అలైన్‌మెంట్ (ఆర్‌ఆర్‌ఆర్)పై బీఆర్ఎస్, బీజేపీ ద్వంద్వ వైఖరి అవలంభించి నిర్వాసితులను తప్పుదారి పట్టిస్తున్నాయని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండలోని డీసీసీబీ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలోనే కేంద్రం ఈ అలైన్‌మెంట్‌కు ఆమోదం తెలిపిందని, ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ దాన్ని ఆమోదించిందన్నారు. ఆ రోజు భూనిర్వాసితులకు న్యాయం చేయాలని తాము కాంగ్రెస్ తరపున కొట్లాడామని, మా అభ్యంతరాలను కనీసం అప్పట్లో పరిగణనలోకి తీసుకోకుండా అప్పటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలైన్‌మెంట్ రూపొందించాయన్నారు. కేవలం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికే ఈ రెండు పార్టీలూ వాస్తవాన్ని కప్పిపెట్టి రీజనల్ రింగురోడ్డుపై రైతులను రెచ్చగొడుతున్నాయని విమర్శించారు. కేంద్రంలో బీజేపీనే అధికారంలో ఉందని, కేంద్రమే ఈ అలైన్‌మెంట్‌కు ఆమోదం తెలిపిన విషయం తెలిసి బీజేపీ రాజ్యసభ సభ్యుడు...

- మిగతా 4వ పేజీలో...

మహా ధర్నాను విజయవంతం చేయాలి

మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



రైతు మహాధర్నా స్థల ఏర్పాట్లను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో ఈ నెల 28న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం క్లాక్ టవర్ సెంటర్‌లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి స్థల పరిశీలనచేసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాధర్నాను కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవడంతో కోర్టు ఆదేశాలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం 11 నుంచి 2 గంటల వరకు ఈ మహాధర్నా కొనసాగుతుందని, రైతులందరూ స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కావాలనే కాంగ్రెస్ పార్టీ అడ్డుకున్న కేటీఆర్ రైతు మహాధర్నాను రైతుల సహకారంతో ప్రశాంతంగా నిర్వహిస్తామని, అందుకు పోలీసులు, అధికారులు సహకరించాలని కోరారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్‌వలీ, సింగం రాంమోహన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, జమాల్ ఖాద్రీ, రావుల శ్రీనివా‌స్‌రెడ్డి, మెరుగు గోపి, బొజ్జ వెంకన్న, గంజి రాజేందర్, రుద్రాక్షి వెంకన్న, బొజ్జ యాదయ్య పాల్గొన్నారు.

నేటి నుంచి 'రైతు భరోసా' నిధులు



నల్లగొండ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం రైతాంగానికి రైతు భరోసా నిధులు కేటాయిస్తూ నిర్ణయం తీసుకోవడంతో పాటు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఇప్పటికే వ్యవసాయశాఖ నుంచి ప్రభుత్వానికి, ట్రెజరీకి నివేదికలతో పాటు డాటా పంపింది. మొత్తం రూ.449కోట్లకు పైగా నిధులు రైతుల ఖాతాల్లో జమకానున్నాయి. ఆదివారం సెలవు కావడంతో బ్యాంకులు పనిచేయకపోవడంతో సోమవారం నుంచి నిధులు జమ చేయనున్నారు.

41,922 మందికి సంక్షేమ పథకాలు

- గ్రామాల్లో వందశాతం లబ్ధిదారుల ఎంపిక
- మండలానికో గ్రామం పైలెట్‌గా ఎంపిక



నల్లగొండ, జనవరి 26 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం నాలుగు ప్రతిష్ఠాత్మక సంక్షేమపథకాలను ఆదివారం ప్రారంభించింది. జిల్లాలోని 31 మండలాల్లో ఈ కార్యక్రమం ఏక సమయంలో కొనసాగింది. మండలానికి ఒక గ్రామం చొప్పున పైలెట్‌గా ఎంపిక చేసి ఆ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, రైతుభరోసా పథకాల లబ్ధిదారులకు వందశాతం పథకాలను మంజూరు చేస్తూ ప్రజాప్రతినిధులు, అధికారులు పత్రాలు అందజేశారు. జిల్లా ఇన్‌చార్జి అధికారిగా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి అనితారాంచంద్రన్, కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్లగొండ మండలం గుండ్లపల్లిలో జరిగిన గ్రామసభలో పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మండలాల ప్రత్యేకాధికారులు ఈ సభల్లో పాల్గొని లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. జిల్లాలోని 31 గ్రామాలకు 10,374 కుటుంబాలకు మొదటిరోజున నాలుగు పథకాల కింద లబ్ధి చేకూరింది. రైతుభరోసా పథకం కింద 31,556 మందికి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం 713, కొత్త రేషన్‌కార్డులు 4,976, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు 4,677 మందికి అందజేశారు. మొత్తం జిల్లాలో మొదటి రోజున 31 గ్రామాల్లో 41,922 మందికి సంక్షేమ పథకాల మంజూరు పత్రాలు అందజేశారు. అత్యధికంగా రైతుభరోసా పథకానికి లబ్ధిదారులను ఎంపికచేయగా, కొత్త రేషన్‌కార్డులకు 4,976 మంది ఎంపికయ్యారు. ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకం కింద కేవలం 713కే లబ్ధిచేకూరింది.

అర్హులందరికీ పథకాలు అందించడమే ధ్యేయం

డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



లబ్ధిదారులకు మంజూరు పత్రాన్ని అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివా‌స్‌రెడ్డి

మునుగోడు రూరల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ ఆరు గ్యారెంటీలను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివా‌స్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గుండ్లోరిగూడెం గ్రామంలో ప్రజాపాలన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో శాంతకుమారి, డిప్యూటీ తహసీల్దార్ నేలపట్ల నరేష్, ఎంపీవో కత్తుల స్వరూప, ఇంచార్జి ఏపీఎం ఇండ్ల నాగరాజు, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, జంగిల్, నాగరాజు, బొల్లం మహేష్, ఈర్ల సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

మునిసిపాలిటీలకు ప్రత్యేక అధికారులు

ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం



నల్లగొండ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మునిసిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం ఆదివారంతో ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకాధికారుల నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి జిల్లాలోని చండూరు, చిట్యాల, దేవరకొండ, హాలియా, మిర్యాలగూడ, నల్లగొండ, నందికొండతో పాటు హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట, తిరుమలగిరి మునిసిపాలిటీకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.శ్రీనివా‌స్‌ను ప్రత్యేక అధికారిగా ప్రభుత్వం నియమించింది. వీటితో పాటు ఆలేరు, భువనగిరి, చౌటుప్పల్, మోత్కూర్, పోచంపల్లి, యాదగిరిగుట్ట మునిసిపాలిటీలకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్‌ను ప్రత్యేకాధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. సోమవారం వీరు ఆయా మునిసిపాలిటీల్లో ప్రత్యేకాధికారులు బాధ్యతలు తీసుకోనున్నారు.

రాజ్యాంగ ఫలాలు అందరికీ చేరాలి

● సంక్షేమ రాజ్యమే కాంగ్రెస్ లక్ష్యం ● దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ● అంతటా ఘనంగా గణతంత్ర వేడుకలు ● ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో సంబురంగా జెండా పండుగ

దేవరకొండ, జనవరి 26(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ ఫలాలు అందరికీ చేరాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండలో 76వ గణతంత్ర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు, కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే బాలునాయక్ జాతీయ జెండాలను ఎగురవేసి మాట్లాడారు. సంక్షేమ రాజ్యమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రమణారెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సుదర్శన్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంతోష్‌కిరణ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో డానియెల్ జాతీయ జెండాలు ఎగురవేశారు. కార్యక్రమాల్లో పల్లా నర్సింహారెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు వస్కుల సుధాకర్, ఆయా పార్టీల నేతలు నల్ల వెంకటయ్య, ఎన్ఎన్.చారి, జనార్ధన్‌రాజు, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మార్కెట్ చైర్మన్ జమున మాధవరెడ్డి, సిరాజ్‌ఖాన్, యూనుస్, పల్లా నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ లీగల్: మిర్యాలగూడ కోర్టులో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐదో అదనపు జిల్లా జడ్జి జి.వేణు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి బి.సుజయ్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీదేవి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి సకినాల వేలాద్రి, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డీఎస్పీ రాజశేఖర్‌రాజు పాల్గొన్నారు.

నిడమనూరు: మండలంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ఇన్‌చార్జి జడ్జి సుమబాల, తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో గుర్రం వెంకటేశం, ఎస్ఐ గోపాల్‌రావు, మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, ఎంఈవో లావూరి వెంకన్న, డీఈ శివరాత్రి శ్రీనివాస్, ఏఈ శరత్‌చారి, దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి: గణతంత్ర వేడుకలు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీవో శారదాదేవి, ఎస్ఐ వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ జడ రాములుయాదవ్, డీటీ కోటేశ్వరి, ఆర్ఐ స్పందన, ఏవో కిశోర్‌నాయక్, ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, సీఈవో రవీందర్‌రావు, ఏపీవో మిరాజొద్దిన్ పాల్గొన్నారు.




దేవరకొండ, మిర్యాలగూడలో జెండాలు ఎగురవేస్తున్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, చిత్రంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్: పట్టణంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్ జెండా ఎగురవేశారు. కార్యక్రమాల్లో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బంటు వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వడ్డెబోయిన శ్రీనివాస్, నుసుం నగేష్, నసీరుద్దీన్‌బాబా, వెంకటేశ్వర్లు, కాంతాచారి, శంకర్‌రావు పాల్గొన్నారు. బీజేపీ కార్యాలయంలో సాదినేని శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించారు.

నాంపల్లి: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో గణతంత్ర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో కత్తి రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చంద్రశేఖర్ జెండా ఎగురవేశారు.

డిండి: డిండి మండలంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ అంబటి ఆంజనేయులు, ఎంపీడీవో వెంకన్న, ఎస్ఐ రాజు, స్పోర్ట్స్ క్లబ్ బాదమోని శ్రీనివాస్‌గౌడ్, ప్రిన్స్‌పాల్‌లు శిరీష, నారాయణరెడ్డి, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు పాపిరెడ్డి, లక్ష్మీ, వెంకటరమణ, వెంకటేశ్వరరావు, గిరిమోని శ్రీనివాస్ పాల్గొన్నారు.

దామరచర్ల: మండలంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉత్తమ అవార్డులు పొందిన తహసీల్దార్ జవహర్‌లాల్, వైద్యాధికారి నాగేశ్వర్‌రావును సన్మానించారు.

పెద్దఅడిశర్లపల్లి: గణతంత్ర వేడుకలను మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఎంపీడీవో చంద్రమౌళి, శ్రీనివాస్‌రావు, ఎస్ఐ నర్సింహులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలరాజురెడ్డి, తహసీల్దార్ అన్వర్ హుస్సేన్, ఈవో డాకునాయక్, వేణుధర్‌రెడ్డి, ఉట్కూరి వేమన్‌రెడ్డి, నాయిని ప్రభాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

హాలియా: గణతంత్ర వేడుకలను హాలియాలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ రఘు, ఎంపీడీవో సుజాత, కమిషనర్ రామదుర్గారెడ్డి, సీఐ జనార్దన్‌గౌడ్, ఎస్.ఐ సతీష్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఈవో గుండా కృష్ణమూర్తి, కార్పెంటర్ యూనియన్ అధ్యక్షుడు కాతోజు ఎల్లయ్యచారి, రాయప్రోలు మురళీశర్మ, కుందూరు వెంకట్‌రెడ్డి, కూరాకుల వెంకటేశ్వర్లు, యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

చింతపల్లి: గణతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో రమాకాంత్‌శర్మ, సుజాత, ఎస్ఐ యాదయ్య, మాల్ మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, వైద్యాధికారులు వంశీకృష్ణ, ఇక్బాల్, పాల్గొన్నారు.

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ హిల్‌కాలనీ, పైలాన్ కాలనీల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో డ్యాం ఎస్ఈ శ్రీధర్‌రావు, కమిషనర్ శ్రీను, సీఐ భీసన్న, బుద్ధవనం ఓఎస్డీ సుదన్‌రెడ్డి, సంగీత, రాజశేఖర్, కిరణ్‌కుమార్, సీఎంవో డాక్టర్ హరికృష్ణ పాల్గొన్నారు.

తిరుమలగిరి(సాగర్): గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీవో మల్లేశ్వర్, ఎస్ఐ వీరశేఖర్, ఏవో హర్షిత, ఎంఈవో శ్రీనివాస్, ఎస్‌వో కవిత పాల్గొన్నారు.



స్పోర్ట్స్ మెటీరియల్ అందజేస్తున్న సతీష్, శైలజ

స్పోర్ట్స్ మెటీరియల్ బహూకరణ

హాలియా, జనవరి 25(ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అన్నాబత్తుల భూషయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు సతీష్‌కుమార్, కుమార్తె ఇన్‌చార్జి హెచ్ఎం శైలజలు రూ.10వేల విలువైన ఆట వస్తువులను బహూకరించారు. అదేవిధంగా ఇబ్రహీంపేట ప్రాథమిక పాఠశాలకు వ్యాపారి శేఖర్‌బాబు రూ.5వేల మైక్‌సెట్‌ను బహూకరించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు గుండా కృష్ణమూర్తి, సైదులు, ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

4 నుంచి బ్యుటీషియన్ కోర్సు ప్రారంభం

మిర్యాలగూడ రూరల్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): శ్రీసత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని హౌసింగ్‌బోర్డు శ్రీచైతన్య పాఠశాలలో ఈ నెల 4వ తేదీ నుంచి బ్యుటీషియన్ కోర్సు ఉచితంగా నేర్పిస్తున్నట్లు శ్రీసత్యసాయి సేవా సమితి సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 40 సంవత్సరాల్లోపు గల కేవలం 40మంది మహిళలకు 45 రోజులపాటు శిక్షణ ఇస్తామన్నారు. ఈ నెల 3వ తేదీలోపు శ్రీసత్యసాయి మందిర్‌కు వచ్చి దరఖాస్తులు అందించాలన్నారు.

బస్టాండ్‌ను తరలించాలి

మిర్యాలగూడ టౌన్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్టాండును మరో చోటుకు తరలించాలని కోరుతూ బీసీ సంఘాల నాయకులు డిపో మేనేజర్ రాంమోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకుడు చేగొండి మురళీయాదవ్ మాట్లాడుతూ పట్టణం నలువైపులా విస్తరించడంతో ట్రాఫిక్ విపరీతంగా పెరిగిందని, బస్టాండుకు వచ్చే బస్సులతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇరుకుగా ఉన్న బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారన్నారు. వినియోగదారుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండగా బస్టాండును ఊరి బయటకు మార్చాలన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు సత్యప్రకాష్, సురేష్, జయరాజు, కిరణ్, సంతోష్, సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రభుత్వం కృషి

(3వపేజీ తరువాయి)

మార్చేందుకు రూ.870కోట్లను ప్రభుత్వం మంజూరు చేయగా, పనులు పలు దశల్లో ఉన్నాయన్నారు. పట్టణంలో లతీఫ్‌సాబ్ గుట్ట, బ్రహ్మంగారి మఠం, శివాలయం గుట్ట ఘాట్‌రోడ్డు నిర్మాణానికి రూ.140కోట్లను మంజూరు చేసిందన్నారు.

● బ్రాహ్మణ వెల్లంల, ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, రిజర్వాయర్ పనులు పూర్తయ్యాయని, సాగర్ ప్రాజెక్టు పరిధిలో ఎడమ కాల్వ ద్వారా జిల్లాలో 1.46లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోందన్నారు. దీంతో 8 మండలాలకు లబ్ధి చేకూరిందన్నారు. ఏఎమ్మార్పీ, ఎస్ఎల్‌బీసీ, హెచ్ఎల్‌సీ, ఎల్ఎల్‌సీ కాల్వల ద్వారా 3లక్షల ఎకరాలకు సాగునీరు అందజేస్తున్నామన్నారు.

● అర్హులైన పేద కుటుంబాలకు గృహజ్యోతి పథకం కింద 200యూనిట్లలోపు విద్యుత్ వాడే వినియోగదారులందరికి జీరో బిల్లులు జారీ చేశామన్నారు. ఇప్పటి వరకు 2,35,628 లబ్ధిదారులకు రూ.65.24కోట్ల మేరలబ్ధి చేకూరిందన్నారు.

● 2024-25 ఆర్థిక సంవత్సరంలో 5,468 కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లు ఇచ్చామని, రూ.86.81కోట్లతో 35విద్యుత్ ఉపకేంద్రాలు మంజూరు చేశామన్నారు.

● శాంతిభద్రత పరిరక్షణలో పోలీస్‌శాఖ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని ప్రజలోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో మహిళా రక్షణకు మూడు షీటీంలు సమర్థంగా పని చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఎస్పీ శరత్ చంద్రపవార్, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నాగార్జునసాగర్ బాల కేంద్రానికి చెందిన 65మంది విద్యార్థులు 'ఏ దేశమేగినా.. ఎదుకాలిడినా' దేశభక్తి గీతం, పట్టణంలోని డీవీకే రోడ్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 50మంది విద్యార్థులు 'వందనం..వందనం భారతీ జననం' దేశభక్తి గీతానికి నృత్యం చేశారు. ఎల్లారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 45మంది విద్యార్థులు సైరా నరసింహారెడ్డి, నల్లగొండ శ్రీఅభినయ కూచిపూడి నాట్య శిక్షణకు చెందిన 45మంది విద్యార్థులు దేశ్ రంగీలా పాటపై ప్రదర్శించిన నృత్యం ఆకట్టుకుంది. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కలెక్టర్ మెమోంటోలు అందజేశారు.

ఆకట్టుకున్న శకటాలు

పలు ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాలు ఆకట్టుకున్నాయి. రవాణా, వ్యవసాయశాఖ, ఉద్యానవనం, వైద్య, ఆరోగ్యం, 108, 102, 1097, గ్రామీణాభివృద్ధి శాఖ, పోలీస్‌శాఖ, ట్రాఫిక్, మత్స్యశాఖ, బాలరక్ష, రోడ్డు సేఫ్టీపై రూపొందించిన చెందిన శకటాలు ఆకట్టుకున్నాయి.

పేదల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

● మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

దామరచర్ల, జనవరి 26(ఆంధ్రజ్యోతి): పేద ప్రజల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రాజగట్టు గ్రామంలో అర్హులకు పథకాలను అందించే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ నారాయణ్‌అమిత్, ఎంపీడీవో మూర్తి, తహసీల్దార్ హరిజవహర్‌లాల్, నాయకులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్: అర్హులైన ప్రతీ లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలను అందిస్తామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలను మండలంలోని రుద్రారం గ్రామంలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, అధికారులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి: మొదటి విడత సంక్షేమ పథకాలు రాలేదని ఎవరూ ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలోని పథకాల ప్రొసీడింగ్ పత్రాలను అందచేశారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మోసిన్ బిన్ అహ్మద్, పొదిల శ్రీనివాస్ పాల్గొన్నారు.

వేములపల్లి: అంబేడ్కర్ స్ఫూర్తితోనే గ్రామ పాలనకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని అన్నపరెడ్డిగూడెంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అందిస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులకు పత్రాలను సబ్‌కలెక్టర్ నారాయణ్‌అమిత్‌తో కలిసి ఆయన అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బి.శ్రీనివాస్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ జడ రాములుయాదవ్, తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీవో శారదాదేవి, డీటీ కోటేశ్వరి పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

మిర్యాలగూడ: రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. రవాణాశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నెస్పీ గ్రౌండ్‌లో రవాణా, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో జాతీయ భద్రతా మాసోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన వాల్‌పోస్టర్‌ను సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్, డీఎస్పీ రాజశేఖర్‌రాజుతో కలిసి ఆవిష్కరించారు. ఎంవీఐ వీరాస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, సీఐలు నాగార్జున, వీరబాబు, డీటీసీ వాణి, ఆర్టీసీ డిపో మేనేజర్ రాంమోహన్‌రెడ్డి, ఎంవీఐలు లావణ్య, కొండయ్య, మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.



మిర్యాలగూడ మండలం రుద్రారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, చిత్రంలో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ

సాగు భూములన్నింటికీ రైతు భరోసా : ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, జనవరి 26(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతుభరోసా ఇస్తామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను అందజేసి మాట్లాడారు. లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, ప్రత్యేక అధికారి లక్ష్మీ, ఎంపీడీవో డానియెల్, తహసీల్దార్ సంతోష్‌కిరణ్, సిరాజ్‌ఖాన్, వెంకటేష్‌గౌడ్, రాంసింగ్ పాల్గొన్నారు.

డిండి: డిండి మండలంలోని టీ.గౌరారంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆదివారం ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సాయిబాబ, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో వెంకన్న, ఏవో రేహనా, పీఏసీఎస్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, డి.నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

చింతపల్లి: చింతపల్లి మండలంలోని నెల్వలపల్లిలో సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే బాలునాయక్ అందజేశారు. కార్యక్రమంలో మాల్ మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, ఆర్డీవో రమణారెడ్డి, ఎండీ సిరాజ్‌ఖాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, మాజీ ఎంపీపీ కొండూరి భవాని పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: అర్హులందరికీ పథకాలు వర్తింపజేయనున్నట్లు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మండలంలోని చెన్నంనేనిపల్లి గ్రామంలో మంజూరు పత్రాలను అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి, ఎంపీడీవో బాలరాజురెడ్డి, సిరాజ్‌ఖాన్, రేఖశ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, వేమన్‌రెడ్డి పాల్గొన్నారు.

మాడ్గులపల్లి: అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని దాచారంలో సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్, ఎంపీడీవో తిరుమలస్వామి, ఎంపీవో సంగీత, ఏపీవో శ్రీనివాస్‌రెడ్డి, ఏవో శివరాంకుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేరేడుగొమ్ము: సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీధర్ ప్రవీణ్ అన్నారు. పందిరిగుండుతండాలో ప్రజాపాలనలో భాగంగా సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఏపీవో ఇర్మయ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య, శ్రీను, లక్ష్మానాయక్ పాల్గొన్నారు.

నిడమనూరు: నాలుగు సంక్షేమ పథకాల అమలులో భాగంగా మండలంలోని తుమ్మడం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలనలో ఆదివారం పలువురు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కృష్ణవేణి, తహసీల్దార్ జంగాల కృష్ణయ్య, ఎంపీడీవో గుర్రం వెంకటేశం, ఏవో మునికృష్ణయ్య, ఏపీవో శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, కార్యదర్శి గంగుల లింగయ్య పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి: గుడిపల్లి మండలంలోని కేశంనేనిపల్లి గ్రామంలో సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను స్పెషల్ ఆఫీసర్ నాగమల్లేశ్వర్ రావు, తహసీల్దార్ మధుహాసిని, ఎంపీడీవో చంద్రమౌళి, ఏవో పాండు, ఎంపీవో వెంకన్న, ఏపీవో శ్రీనివాస్, ఎంఈవో సముద్రాల శ్రీనయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

హాలియా: అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని అనుముల మండల స్పెషల్ ఆఫీసర్ భిక్షపతి అన్నారు. అనుముల మండలం కొరివేనిగూడెంలో సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రఘు, ఎంపీడీవో సుజాత, ఏవో సరిత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, చింతల చంద్రారెడ్డి, పసునూరి కిరణ్‌రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(సాగర్): మండలంలోని నాయకునితండాలో సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను మండల ప్రత్యేకాధికారి శారద అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీవో మల్లేశ్వర్, ఎస్ఐ వీరశేఖర్, ఏవో హర్షిత, ఏపీవో శ్రీను, పంచాయతీ కార్యదర్శి గోపిసింగ్, కృష్ణానాయక్, లాలునాయక్ పాల్గొన్నారు.

ప్రతిభకు పురస్కారం

ఉత్తమ సేవలకు ప్రశంసలు అందుకున్న ఉద్యోగులు



కలెక్టర్ ఇలాత్రిపాఠి, ఎస్పీల నుంచి ఉత్తమ అవార్డు అందుకుంటున్న నల్లగొండ మునిసిపల్ కమిషనర్ ముసాక్ సయ్యద్ అహ్మద్



మోతీలాల్, ఏవో, కలెక్టరేట్ | వై. అశోక్‌రెడ్డి, ఆర్డీవో, నల్లగొండ | శివరాంరెడ్డి, డీఎస్పీ, నల్లగొండ | రాజశేఖర్‌రెడ్డి, సీఐ, వన్‌టౌన్, నల్లగొండ | హరిబాబు, తహసీల్దార్, మిర్యాలగూడ | డీ.ప్రసాద్ కలెక్టరేట్ సీసీ | శ్రీనివాస్, డీఎంహెచ్‌వో, నల్లగొండ | డాక్టర్ అనిత, జనరల్ ఆస్పత్రి | జవహర్‌లాల్, తహసీల్దార్, దామరచర్ల | వెంకటేశ్వర్లు, ముఖ్య ప్రణాళికాధికారి



గీత, సెట్వరీ సూపరింటెండెంట్, నల్లగొండ | లావణ్య, ఎంవీఐ, నల్లగొండ | శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ, ఇరిగేషన్ | దేవ్‌సింగ్, తహసీల్దార్, నాంపల్లి | బాలరాజ్‌రెడ్డి, ఎంపీడీవో, కొండమల్లేపల్లి | వై.దీప్తి, ఏఈఈ, మిషన్ భగీరథ, నల్లగొండ | రామకృష్ణ సీనియర్ అసిస్టెంట్, ఆర్డీవో, నల్లగొండ | వెంకట్, సీనియర్ అసిస్టెంట్, ఆర్డీవో, నల్లగొండ | ఆనంద్, జూనియర్ అసిస్టెంట్, కేతేపల్లి | లక్ష్మణ్, సబార్డినేట్, ఆర్డీవో, నల్లగొండ



ఆర్.భిక్షమాచారి, అసిస్టెంట్, ప్రోగ్రామ్ ఆఫీసర్, డీఈవో ఆఫీస్ | పి.శంకర్, ఏఈ, పీఆర్, దేవరకొండ | శైలజ, అసిస్టెంట్ మునిసిపల్ కమిషనర్, నల్లగొండ | ఎండీ కుద్బుద్దీన్, టైపిస్ట్, రిజిస్ట్రేషన్ శాఖ | విజయ్‌కృష్ణ, డీసీవో కార్యాలయం | శ్రీనునాయక్, సీనియర్ అసిస్టెంట్ మర్రిగూడ, | హరీష్, ఆపరేటర్, నల్లగొండ మునిసిపాలిటీ | వెంకట్, కలెక్టర్ డ్రైవర్, నల్లగొండ | ఎంపీవో, సుమలత, కనగల్ | బొడ్డుపల్లి కరుణ, సీఆర్పీ, జడ్పీహెచ్ఎస్ గుడిపల్లి | రఘుపతిరెడ్డి, కానిస్టేబుల్, ఐబీ | మధు, కానిస్టేబుల్, ఏఆర్ | యాకుబ్ పాషా, డ్రైవర్, కలెక్టరేట్



మల్లేష్, ఫొటోగ్రాఫర్, ఐఅండ్‌పీఆర్ | సునీత, వైద్య ఆరోగ్య శాఖ | కానిస్టేబుల్ నల్లగొండ | డి.శంకర్, ఆపరేటర్, ట్రైబల్ వెల్ఫేర్ | పాండు, ఏవో, పీఏపల్లి

జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు అవార్డులు ప్రదానం చేశారు. ఆదివారం గణతంత్ర వేడుకల సందర్భంగా జిల్లాకేంద్రంలో అవార్డులతోపాటు ప్రశంసాపత్రాలు అందజేశారు. కలెక్టర్ ఇలాత్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్రపవార్ సిబ్బందికి అవార్డులు ప్రదానం చేశారు. జిల్లాలోని కిందిస్థాయి ఉద్యోగుల నుంచి ఉన్నతస్థాయి ఉద్యోగుల వరకు వారు, వారి కుటుంబ సభ్యులు పరేడ్ గ్రౌండ్‌కు చేరుకోవడంతో సందడి నెలకొంది. అవార్డుల ప్రదానం అనంతరం కలెక్టర్ ఇలాత్రిపాఠి మాట్లాడుతూ ఉద్యోగులు నిబద్ధతతో పనిచేస్తేనే గుర్తింపు వస్తుందన్నారు. అన్నిశాఖల సమన్వయంతోనే సంక్షేమ పథకాల అమలు సాధ్యమవుతుందన్నారు. ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసులకు ఉత్తమ సేవా పురస్కారాలు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో నల్లగొండ తాజా మాజీ మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.